VISALAANDHRA, VIJAYAWADA -- Phone No. 376 --

రిజిష్టర్డు నెం. 6097. 4 చేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ: శుక్రవారం; జూలై 31, 1953 ★ సంచిక 136



సిటీ టెక్నికల్ కాలేజీ, విజయవాడ

1953 ఆగస్టు నుండి తరగతులలోనూ, ఆఫీసులోనూ పని చేయువారలకు వీలుగా రాత్రులలోనూ, శని వారములలోనూ, ఆదివారములలో ప్రాక్టికల్స్‌తో సహా (1) A M I E కోర్సు, (2) I. C. E, (3) డిప్లొమా - డ్రాయింగ్ కోర్సులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించబడును. వివరములకై [illegible]

N. B నియమాలకు వ్యతిరేకంగా వాడుకలో వచ్చిన పేర్లను ఉపయోగించడమనుకూలపడదు కావున వాడుకలో వచ్చిన పేర్లను కొనవలెను. వివరములకు: ప్రిన్సిపల్

రాజీనామా ఇవ్వాలని అసెంబ్లీలో ప్రతిపాదన

నూతన విద్యావిధానంపై ప్రతిపక్ష సవరణ వెగ్గిన కారణంగా

రాజీనామా సమస్యపై నిర్ణయం ప్రభుత్వందేనని స్పీకర్ రూలింగ్

మద్రాసు, జులై 30

నూతన విద్యావిధానంపై ప్రతిపక్ష సవరణను నిన్న అసెంబ్లీ ఆమోదించినందున మంత్రివర్గం రాజీనామా చేయాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తెచ్చిన "పాయింట్ ఆఫ్ ఆర్డర్"పై నేడు మద్రాసు అసెంబ్లీలో తగ్గన్నర్గజసజరిగింది.

ఈ సమస్యపై చర్చ జరగటానికి స్పీకర్ అనుమతించలేదు. ప్రభుత్వం ఏమిచేయాలో అది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలిగాని, స్పీకర్ రూలింగ్ ఇచ్చి ఫలానా విధంగా చెయ్యాలని చెప్పలేడన్నారు. కావలంచే ప్రతిపక్షం ఆక్షేపించిన తీర్మానం తీసుకు రావచ్చు నన్నారు.

నేటి ఉదయం సభ సమావేశం కాగానే ప్రశ్నోత్తరాలకు ముందు విశ్వనాథంగారులేచి, నిన్న ప్రతిపక్ష సవరణపై ప్రభుత్వం ఓడిపోయిన వందున ఇప్పుడు సభా కార్యకలాపాలు జరుపవచ్చునా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష సవరణను ప్రభుత్వం తీవ్రంగాప్రతిఘటించిందని, రాజ్యాంగం ప్రకారం ఇక ప్రభుత్వం అధికారంలో వుండడానికి వీల్లేదని, రాజీనామా చెయ్యాలని అన్నారు.

"ఇది వ్యక్తిగతంగా చెప్పడంలేదు. మనది పనిప్రజాస్వామ్యం. మనం కొన్ని రాజ్యాంగ సాంప్రదాయాలు పెట్టుకోవాలి.

ఇంగ్లండులో లిఖిత పూర్వక రాజ్యాంగం లేకపోయినా, ప్రభుత్వం ఓడిపోయినప్పుడల్లా, ప్రధాన మంత్రి రాజీనామా ఇచ్చి మంత్రివర్గాన్ని పునర్నిర్మించడమో, లేక, మరొకరికి అధికారం అప్పగించడమో జరుగుతుంది. ఇదే పద్ధతి మన రాజ్యాంగంలో సూత్ర ప్రాయంగా పొందుపరచబడింది. మంత్రి వర్గం రాష్ట్ర అసెంబ్లీకి జవాబుదారీగా వుండాలని రాజ్యాంగంలోని 164 వ క్లాజు చెబుతోంది.

దీని అర్థం ఏమిటంటే, ప్రభుత్వం ఓడిపోయినప్పుడు, రాజీనామా ఇవ్వాలి. నిన్నటి సవరణ నిఘాకు మాత్రమేనని ముఖ్యమంత్రి చెప్పినట్లు పత్రికలలో పడింది. ప్రభుత్వ తీర్మానానికి ఈ సవరణ ప్రతిపాదించబడింది. అందువేత దీనికికూడా అధికార తీర్మానానికి వున్నంత విలువ వుంది మంత్రివర్గం దానికి బద్ధం కావాలి. అది నిఘాకు అయినా కాకపోయినా, దానిని ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఓటమి పొందింది.

ఓడిపోయిన తర్వాత కూడా ప్రభుత్వం ఈ విధంగా పదవులను అంటి పెట్టుకుని కూచుంటే, మనం కష్టపడి సాధించిన వారసత్వం తగలబెట్టడమే అవుతుంది. ఇలా చేయడం మంచు తరాలవారికి సత్సాంప్రదాయాన్ని నెలకొల్పదు."

రాజాజీ జిమ్మెటు

ముఖ్యమంత్రి రాజగోపాలాచారి జవాబు చెబుతూ ఇలా అన్నారు:

"ఈ ప్రభుత్వాధిపతిగా నా ప్రభుత్వాన్ని గూర్చి విశ్వనాథంగారు చెప్పిన విషయాలకు నేను కృతజ్ఞుడను. ఇంగ్లండులో పార్లమెంటరీ సంప్రదాయాలపైన, మన రాజ్యాంగనూత్రాలపైన మీ దృష్టిని మరల్చించుకుకూడా ఆయనవు కృతజ్ఞుడనే. ఇలాంటి విషయాల్లో చర్చకు అవకాశం లేదని స్పీకరుకు విన్నవిస్తున్నాను. దీనిపై నిర్ణయాన్ని ప్రభుత్వానికే వదలాలి."

స్పీకర్ దీనిపై చర్చకు అనుమతించనన్నారు. ఇలాంటి "పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను" ప్రతిపాదించటం ద్వారా శ్రీ విశ్వనాథం తనకు ఆశ్చర్యం కలిగించాడటూ, పార్లమెంటరీ కార్యకలాపాలు కొనసాగించే పద్ధతి ఇదేనా అని ప్రశ్నించారు.

తాను జవాబు ద్వారా స్పీకర్‌కు నోట్ పంపించానని, అసిస్టెంటు స్పీకరుకూడా తెలియపరిచానని విశ్వనాథం గారన్నారు.

స్పీకర్: నాకు ఆ నోట్ అందలేదు. ఇలాంటి విషయాలపై నేను రూలింగ్ ఇవ్వలేను. నేను ఇలాంటి విషయాలపై రూలింగ్ ఇవ్వాలని ఎక్కడవుంది? ప్రభుత్వమే నిర్ణయించుకోవాలి. స్పీకర్‌కు సంబంధంలేదు. సభ్యుడికి సంతృప్తి కలుగకపోతే అభిశంసన తీర్మానం తీసుకు రావచ్చు. ప్రభుత్వం ఏమి అభిప్రాయ పడుతుందో నాకు తెలియజేయగలరు, మీరు ఇలా చేయాలి, చేయకూడదు అని నేను వారికి చెప్పలేను.

విశ్వనాథం: ఈ సభ మార్గదర్శకాలు మీ చేతులలో వున్నాయి.

స్పీకర్: నిజమే. కాని ఈ విషయంలో కాదు.

రాజాజీ: ఇది చర్చగా పరిణమించుతున్నది. మేము అనుకూలపరిస్థితిలో పడిపోతాం.

శ్రీ సత్యనం ప్రకాశం మరొక పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీయబోగా స్పీకర్ ఇక ఈ సమస్యపై పాయింట్ ఆఫ్ ఆర్డర్లు అనుమతించ నన్నారు. తర్వాత అజెండాలో మొదటి అంశాన్ని తీసుకున్నారు.

ప్రశ్నోత్తరాల తర్వాత ఈ సమస్య తిరిగి లేవనెత్త బడింది. నిన్న ఆమోదించబడిన ప్రతిపక్ష సవరణను అమలు పరచాలని విద్యాశాఖవారికి ఉత్తర్వులు జారీ చేశారా అని నాగిరెడ్డి గారడిగారు.

ప్రతిపక్ష సవరణ నిఘాకు మాత్రమే అని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి సభవారి మార్గదర్శకాలను ధిక్కరించారని కళ్యాణ సుందరం అన్నారు. అన్ని పార్టీల మద్దతుతో సవరణ ఆమోదించబడిందని, దానిని ప్రభుత్వం విధిగా శిరసావహించాలని చెప్పారు.

రాజగోపాలాచారిగారు ఇలా అన్నారు:

"కొంత గందరగోళం కలిగించాలనే వాంఛ సభ్యులలోవున్నట్లు కనబడుతున్నది. సభవారు చెల్లుబాటుచేసిన అభిప్రాయాలను ప్రభుత్వం పరిశీలిస్తుంది. నూతన విద్యావిధానం ప్రకారం రాష్ట్రంలో ఎలిమెంటరీ స్కూళ్ళు పునర్నిర్మాణం సాగిపోతున్నది. స్కూలు సంవత్సరం మధ్యలో దానిని ఆపడం వాంఛనీయంకాదు. స్కీము ఫలితాల పరిశీలనకు త్వరలో నే నిష్పక్షపాత కమిటీ నేయబడుతుందని ప్రభుత్వం గతమే ఇచ్చింది కూడా.

తెన్నేటి: ముఖ్యమంత్రి సమాధానం సభాహక్కులకు సంబంధించి వున్నది. నిన్నటి వోటింగు అగ్ని "స్క్రీమును పరిశీలించండి" అని మాత్రమేనని ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నట్లయితే ఆయన పొరపాటు పడుతున్నారని చెబుతున్నాను. ప్రతిపక్ష సవరణను ప్రభుత్వం అమలుపరచవలసి వుంది.

రాజాజీ: సభా హక్కులు అనే పదాన్ని అవసరమైనదానికంటే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇక్కడ సభా హక్కుల సమస్యేలేదు. ప్రభుత్వ తీర్మానం వుంది. తన అభిప్రాయం మేరకు ప్రభుత్వం స్పష్టపరిచింది. ఇంకా సమస్యవుంటే అది ఈ ప్రభుత్వంపై విశ్వాసానికి సంబంధించిది మాత్రమే. దీనిపై చర్చకు స్పీకర్ అనుమతి ఇవ్వలేదు.

కలకత్తా జైలులో నిరాహారదీక్ష

రాజకీయ ఖైదీలుగా తమను పరిగణించాలని

కలకత్తా, జులై 29

ప్రెసిడెన్సీ జైలులోని 105 మంది ఖైదీలు తమను రాజకీయ ఖైదీలుగా పరిగణించి "ఎ" తరగతి సౌకర్యాలను కలుగ జేయాలని కోరుతూ ఈవేళ ఉదయం నుండి నిరాహారదీక్షను ప్రారంభించినట్లు అధికారవర్గాలు తెలుపుతున్నది.

1949 లో రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ ఖైదీలకు ఒక ఒడంబడిక జరిగింది. "ప్రజాతంత్ర ఉద్యమ సందర్భంలో అరెస్టు కాలడిన వారినందరినీ రాజకీయ ఖైదీలుగా పరిగణించి వారికి "ఎ" తరగతి సౌకర్యాలను జైలులో కలుగ జేయాలని ఆ ఒడంబడికలో పొందు పరచబడింది. ఆ ఒడంబడికను అమలు జరపాలని ఖైదీలు కోరుతున్నారు.

త్రివేది రాక వాయిదా

అస్వస్థత కారణంగా

న్యూఢిల్లీ, జులై 29

ఈనెల 26 వ తేదీకి ఇక్కడుండ రావలసిన ఆంధ్రరాష్ట్ర వ్యవహారాల స్పెషల్ ఆఫీసర్ ఇంతవరకూ ఇక్కడకు రాలేదు. దేశ వ్యవహారాల మంత్రిత్వ కార్యాలయంలో విచారించగా అస్వస్థత కారణంగా ఆయన రాలేదనీ, ఆయన కార్యక్రమాన్ని గురించి ఇదమిత్థమని తెలియడానికి మరొక రెండు మూడు రోజులు పట్టవచ్చునని తెలియ వస్తోంది. (వి. వి.)

కాశ్మీర్ సమస్య

పరిష్కారానికి ఏడాది అయినా పట్టవచ్చునట

పత్రికావిలేఖరులతో పాక్ ప్రధాని ప్రకటన

కరాచీ, జులై 29

"కాశ్మీర్ సమస్య పరిష్కారం చేరువలో లేదు. కాని ఒక సంవత్సరంలో అది పరిష్కరింప బడవచ్చు." అని పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీ పత్రికా విలేఖరులకు నేడు తెలియ జేశారు.

"ఈ సంవత్సరాంతంలోనే కాశ్మీర్ సమస్య అంతమవుతుందని నేనిదివరలో చెప్పినమాట నిజమేకాని, సహజంగా సంప్రతించిన పిదప ఆ సమస్య అంతా చేయవలో లేదని గ్రహించాను. అందుచే ఆ ప్రకటనను ఉపసంహరించుకొంటున్నాను" అని మహమ్మదాలీ అన్నారు.

ఒక సంవత్సరానికి కూడా ఈ సమస్య పరిష్కారం కాకపోతే తాను నిరాశావాదిని కాక తప్పదని పాకిస్తాన్ ప్రధాని అన్నారు.

ఇటీవల ఉభయుల సంప్రతింపుల పరస్పరాభిప్రాయాలను తెలుసుకొనేందుకు ఉపయోగించినాయి. కాని తానాశించినంతగా ఫలప్రదం కాలేదని మహమ్మదాలీ అన్నారు. భారత-పాకిస్తానుల స్నేహానికి కాశ్మీర్ కీలకమని మహమ్మదాలీ పునరుద్ఘాటించారు.

ఐ. రా. స. నుండి కాశ్మీర్ సమస్య ఉపసంహరించుకొంటారా అని ప్రశ్నించగా "లేదు, అలాఆనడం తెలివి తక్కువ"అని మహమ్మదాలీ అన్నారు.

పాకిస్తాన్ నాకొం విలువ తగ్గించబోమని, ఈ విషయం తమ సంప్రతింపులలో వచ్చించలేదని ప్రధాని తెలియ జేశారు. పశ్చిమ బెంగాల్, అస్సాంలో, తూర్పు పాకిస్తాన్‌లలో చొచ్చుకు పోయిన అన్యక్రాంతాల మార్పిడి విషయమై సంప్రతింపులు జరుగుతున్నాయని ప్రధాని అన్నారు.

కొల్లా వెంకయ్యగారి తీర్మానం వోటమి

17 వోట్ల లేడాతో

మద్రాసు, జులై 30

రాజకీయ బాధితులకు తాత్కాలికంగా మంజూరు చేసిన భూములను రద్దుచేసి, బంజరులనూ, పోరంబోకులను భూమిలేని బీదలకు ఇవ్వాలని శ్రీ కొల్లా వెంకయ్యగారు (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన అనధికార తీర్మానం 136-119 వోట్లతో నేడు సభలో వీగిపోయింది.

ముసాయిదా ఇంకా వివరాలు చర్చించబడుతున్నాయని అన్నారు.

పాటిస్తూ ఉండే జనాభాను చెప్పలేమంగాని, పాకిస్తాన్‌లోకి చొచ్చుకు పోయిన భారతదేశ ప్రాంతాల వైశాల్యం భారతదేశంలో చొచ్చుకు పోయిన పాకిస్తాన్ ప్రాంతాల వైశాల్యంకంటె 7 చదరపు మైళ్ళు ఎక్కువ వున్నదని మహమ్మదాలీ అన్నారు.

జునాగడ్, మనావదార్‌లు ఇంకా పాకిస్తాన్ భాగాలేనా అని ప్రశ్నించగా "చట్టరీత్యా" అంతేనని మహమ్మదాలీ అన్నారు.

జాతీయ అంతర్జాతీయ విషయాలలో ఉభయ దేశాలు సంప్రతించుకోవాలని తామిరువురం అంగీకరించినా ఇంకా దాని నిర్వహణకెట్టిపేర్పాటులూ జేయలేదని మహమ్మదాలీ తెలియ జేశారు.

"రాష్ట్రపతిచే ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్ణయం"

వెలగపూడి రామకృష్ణగారి సవరణపై మద్రాసు కౌన్సిల్‌లో సరిసమాన వోట్లు

మద్రాసు, జులై 29

ఆంధ్రరాష్ట్ర రాజధాని కర్నూలు అనే పదాన్ని బిల్లునుండి తొలగించి "రాష్ట్రపతి నిర్ణయించిన స్థలంలో" అని చేర్చాలని శ్రీ వెలగపూడి రామకృష్ణ ప్రతిపాదించిన సవరణపై నేడు మద్రాసు కౌన్సిల్‌లో సరిసమాన ఓట్లు 6-6 వచ్చాయి. ఛైర్మన్ కాస్టింగ్ వోటు వేయలేదు.

ఆంధ్ర రాష్ట్ర బిల్లును నేడు మద్రాసు కౌన్సిల్ ఆమోదించింది. కౌన్సిల్ ఆమోదించిన సవరణల ప్రకారం బిల్లునుమార్పు చేయాలని నిఘాన్నుపేక్షించి.

ఆస్తి అప్పుల విభజనకు ఆర్థిక నిపుణులసంఘం నియమించాలని శ్రీ బి. వి. నుబ్రహ్మణ్యం ప్రతిపాదించిన సవరణ 31-16 వోట్లతో నిరాకరించబడింది. ప్లాన్ బోర్డు మంత్రి రంగారెడ్డి గారితో సహా ఆంధ్ర సభ్యులూ, ఆంధ్రేతర యు. డి. యఫ్, ప్రజా సోషలిస్టు సభ్యులూ సవరణకు అనుకూలంగా వోటు చేశారు.

ఆర్థిక మంత్రి సుబ్రహ్మణ్యం సవరణను వ్యతిరేకిస్తూ, నిపుణుల సంఘం నియామకంవల్ల ఎట్టి ప్రయోజనం వుండదన్నారు. ఆస్తి అప్పుల విభజనను తేటస్థ నిపుణుల సంఘానికి వదిలితే, ఆంధ్రదేశంలో తీవ్రమైన ఆందోళన జరుగవచ్చు నన్నారు.

మద్రాసు ప్రభుత్వంపై అనుమానాలను విడనాడవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ, ఆంధ్రరాష్ట్రానికి ప్రస్తుత ప్రభుత్వం అన్యాయం చేయడంలేదన్నారు. మద్రాసు ప్రభుత్వం రహస్యంగా ఏమైనా చేస్తున్నా దేమో చూడటానికి నిపుణుల సంఘాన్ని నియమించవచ్చునని, దాని ఫలితాలను తాము అనుభవించటానికి సిద్ధంగా వున్నామని చేర్కొన్నారు.

రాజధాని సమస్య

ఆంధ్రరాష్ట్ర రాజధాని సమస్యపై వోటింగులో సరిసమానంగా వోట్లు వచ్చాయి. లోక్‌పార్టీ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బిల్లులో కర్నూలు అనే పదాన్ని తీసివేసి "ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రపతి నిర్ణయించే స్థలం" అని చేర్చాలని సవరణ ప్రతిపాదించారు.

ఈసవరణకు అనుకూలంగా ఆరుగురు, వ్యతిరేకంగా ఆరుగురు వోటు చేశారు. ఆంధ్రేతర సభ్యులందరు 19 మంది తటస్థంగావున్నారు. అధ్యక్షుడు చెరియన్ వోటుచేయ దలచలేదని చెప్పారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ వోటింగు సరిసమాన సభవారి అభిప్రాయాన్ని తెలుపుతున్నదని, దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర రాజధాని నగర నిర్మాణానికి కేంద్రం తగిన ఆర్థిక సహాయాన్ని చేయాలని ఒక ఆంధ్ర సభ్యుడు ప్రతిపాదించిన సవరణను సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

మద్రాసు నగరంలోని భవనాలకు గాను ఆంధ్రరాష్ట్రానికి ఆవర్తరాష్ట్రం 230 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని బిల్లులో వున్న క్లాజును తొలగించాలని డాక్టర్ వి. కె. జాన్ ప్రతిపాదించిన సవరణను కూడా సభ ఆమోదించింది. మాంటి సీతారామదాస్ ఈ సవరణ వ్యతిరేకిస్తూ మాట్లాడి, తర్వాత సభ నుండి వాకౌట్ చేశారు.

ముఖ్యమంత్రి రాజగోపాలాచారి మాట్లాడుతూ, ఆవర్తరాష్ట్రంపై 230 లక్షల రూపాయల భారం వేయటం అన్యాయమన్నారు. ఆంధ్రరాష్ట్రం నిర్మించబడాలని అవశ్యమైతే కేంద్రం ఆ భారం భరించవలసినదిగా తాను కోరలేదన్నారు.

ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ఈ మధ్య సవరణను ఏకగ్రీవంగా ఆమోదించారని, అవసరమైతే రాష్ట్రంపై ఎక్కువభారం వేయవలసిన అవసరం వుండదని అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

కొరియాసమస్య పరిష్కారానికి ప్రథమ స్థానం

కొరియా రాజకీయ సభలో కల్పించాలని నెహ్రూ సూచన

సోవియట్, చైనాల విధానాలు శాంతికి ఎంతో దోహదం చేస్తున్నాయని ప్రశంస

న్యూఢిల్లీ, జులై 30

కొరియా రాజకీయ మహాసభ ఎజెండాలో ఉన్న తదితర సంక్లిష్టమైన సమస్యల నలా వుంచి మొట్టమొదట కొరియా సమస్యను మాత్రమే తీసుకొని చర్చించాలని ఈ వేళ భారత ప్రధాని శ్రీ నెహ్రూ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం యివ్వాలన్న సమస్యకూడా కొరియా రాజకీయ మహాసభలో ఒక అంశంగా ఉన్నదని శ్రీ నెహ్రూ తెలియ జేశారు.

సమస్యను అందరూ సమగ్రంగా చర్చించడానికి వీలును కలిగించే రౌండ్ టేబిల్ సమావేశం జరపడం ఉత్తమమని తాను భావిస్తున్నట్లు ప్రధాని నెహ్రూ స్పష్టపరచారు. ఎవరో కొందరు మాత్రంచిని చర్చించుకోవడం సముచితం కాదన్నారు.

అలాగే సమావేశంలో సమస్యలన్నీ ఇష్టాగోష్టి ధోరణిలో చర్చలుజరగాలని, అటు ఖచ్చితమైన పద్ధతిలో జరగడం మంచిదికాదని కూడా శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు. ఇండియా ప్రభుత్వానికి సంబంధించి సంతోషకరమైన స్థితి ఏదంటే కొరియాకు కాశ్మీరుకు అంగీకరించిన ప్రత్యేకహోదామాత్రం అలాగే ఉన్నదన్నారు.

స్టాలిన్ అనంతరం

స్టాలిన్ మరణానంతరం ప్రపంచంలోనూ, సోవియట్ యూనియన్‌లోనూ జరిగిన సంఘటనలను గురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావించి ఇటీవల కొన్నిమాసాలలో సోవియట్ విధానం ఆధిపత్యం, జాతి వివక్షత యథాతథంగా ఆస్టేపెట్టడానికి ప్రయత్నం జరుగుతోంది. అది మేమన్న జెకీ ఆమోదించవలసి. జాతి వివక్షత ప్రపంచంలో ఎక్కడున్నా - ఒక్కయుగ్గం మినహా-తతిమ్మా అన్నివిధాలా దానిని వ్యతిరేకించడానికి మా సర్వ శక్తినీ వినియోగించుతాం."

తన కరాచీ సంప్రతింపులను గురించి శ్రీ నెహ్రూ మాట్లాడుతూ చాలస్నేహపూర్వకమైన వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు.

కాశ్మీర్‌లో నిజానికి ఏమి జరుగుతున్నదో సరిగా తెలియకుండా తప్పుడే గందరగోళంగా ఉన్నదని ప్రధాని చేర్కొన్నారు. ఇండియా ప్రభుత్వానికి సంబంధించి సంతోషకరంగా స్థితి ఏదంటే కాశ్మీరుకు అంగీకరించిన ప్రత్యేకహోదామాత్రం అలాగే ఉన్నదన్నారు.

కొరియా యుద్ధనిరమణ

సంధి పత్రంపై సంతకాలు జరిగినలుకు డాక్టర్ కిస్లో సంతోషం వ్యక్తంచేస్తూ యిలా అన్నారు:

"కొరియా యుద్ధనిరమణ ప్రపంచంలో ఒక నూతన ఆశావహ్యతని వెలిగించింది. అణ్వాయుధాలు సమావేశాలు సంప్రతింపులు సాగించినట్లే శాంతిని సాధించగలమన్న విశ్వాసాన్ని మనకు

(మిగతా 4 వ పేజీలో)

ప్రపంచ కబ్జగం చర్యలు

ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

జాతీయ సాంప్రదాయాలను కాపాడవలసినదిగా తమిళనాడు కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గ విజ్ఞప్తి

మద్రాసు, జులై 29

"ద్రవిడకజగం, ద్రవిడ మున్నేత్ర కజగం ఇటీవల ప్రారంభించిన ఆందోళన తమిళదేశాని కంతకు ఎంతో ప్రమాద పరిస్థితులను తెచ్చిపెట్టగలదు. సుఖప్రదమైన జీవితం కోసం, ప్రజాస్వామిక కోసం పోరాడుతున్న తమిళ ప్రజల ఉద్యమం విషమ పరిస్థితులను కలుగ చేస్తోంది. ఈ ఉద్యమాన్నింకా కొన సాగనీయడం వలన తమిళనాడ్ ప్రజాస్వామిక ఉద్యమానికి ప్రమాదమేర్పడవచ్చునని" తమిళనాడ్ కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్, ద్రవిడకజగం ఉద్యమ లక్ష్యాలను సమీక్షిస్తూ, వేర్పాటు ప్రకటనను పత్రికలకు విడుదల చేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఈవిధంగా పేర్కొనబడింది:

"ద్రవిడకజగం, మున్నేత్ర ద్రవిడకజగం వాయకులు, వీ సమస్యపైనా పలికే, కేవలం బ్రహ్మణ-బ్రాహ్మణేతర, బ్రాహ్మణ, బ్రిష్టిష్‌తోనే పరిష్కరిస్తున్నారు. నూతన ప్రాథమిక విద్యా విధానంవంటి సార్వజనీన సమస్యను సహితం, బ్రాహ్మణ వ్యతిరేక సమస్యగా చిత్రిస్తున్నారు. ఈ సంఘాల వాయిశాన్నిస్తున్న విద్యేషి ప్రచారంలను ముఖ్యంగా తూత్తుకుడివంటి ప్రదేశాలలో చేసిన బుద్ధిపూర్వకమైన చర్యలను, నూతన విద్యావిధానంవంటి ప్రభుత్వ సమస్య మరుగున పడిపోయింది.

నాగరికతకు విరుద్ధం

ఇటీవల జరిగిన తూత్తుకుడి సంఘటనలను ప్రస్తావిస్తూ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన ఈ విధంగా ఖండిస్తోంది: "తూత్తుకుడిలోని పూలు గ్రామంలో ద్రవిడకజగం వారు బ్రాహ్మణులపైన దాడిచేశారు; కొందరు స్త్రీలను అవమానించారు; హింసింప బడిన వీరంతా బ్రాహ్మణులుగా ఉన్నందువలనే కజగం వారి దృష్టిలో ఒక నేరం. యిట్టి అనాగరికమైన ప్రవర్తనను చర్యలను, కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. నాగరిక జీవితానికి, ఉన్నతమైన తమిళదేశ సాంప్రదాయాలకు, మానవత్వానికి పూర్తి విరుద్ధమైన యిట్టి దుందుడుకు చేష్టలను కమ్యూనిస్టుపార్టీ నిరసిస్తున్నది. ద్రవిడకజగ ఉద్యమాన్ని బలపర్చేవారిని, తమిళ ప్రజలను, సంతాపకరమయిన యీ సంఘటనల వలన ద్రవిడకజగ బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమం వలన తమిళనాడ్‌లో ప్రజాస్వామిక పరిస్థితి కష్టపడిపోయిందని, యీ సంఘటనలు ప్రజాస్వామికవాదులను, ప్రజలను, ప్రత్యేకంగా కార్మికవర్గాన్ని ద్రవిడకజగం ప్రారంభించిన ఉద్యమం దేశ విచ్ఛిన్నతకు ఎంతటి ఉపద్రవం కాగలదో గమనించవలసినదిగా కోరుతున్నాము. భారతదేశ విశ్వాసోద్యమ దృష్టాన్తై, తమిళనాడు ప్రజల, కార్మికుల

(మిగతా 4 వ పేజీలో)

"భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము"

విశాలాంధ్ర

31-7-53 శుక్రవారం

ప్రభుత్వ ఓటమి

అసెంబ్లీలో నూతన ప్రాథమిక విద్యా విధానంపై జరిగిన ఓటింగులో మద్రాసుప్రభుత్వం పరాజయం పొందింది.

ఈ స్కీము ను అమలు జరపకుండా ఆపి విద్యారంగంలోని అధికారులతోను, అనధికారులతోను కూడిన ఒక నివుణుల సంఘాన్ని నియమించాలనే ప్రతిపక్ష సవరణ రెండు ఓట్ల మెజారిటీతో నెగ్గింది.

ప్రభుత్వవ్యతిరేకతను తీవ్రంగా నిరసిస్తూ రాష్ట్రమంతటా ప్రజలు జరుపుతూన్న ఆందోళనకిది బ్రహ్మాండమైన విజయం.

ఈసమస్యపై తమిళనాడులో జరిగిన ఆందోళనను అణచడానికి కాంగ్రెసు పోలీసులు తొమ్మండుగురి నిండుప్రాణాలను బలిగొన్న విషయం పాఠకులకు విదితమే.

ఏ ప్రభుత్వమూ తు పా కి కాల్పులతో ప్రజా వ్యతిరేక చట్టాలను, శిక్షలను అమలు జరపజాలదని మొన్నటి అసెంబ్లీ సభ్యుల తీర్పు స్పష్టం చేసింది.

నేటి ప్రాథమిక విద్యావిధానాన్ని సంస్కరించడానికే ఈ ప్రణాళికను తాను తయారుచేశానని గొప్పగా చెప్పుకున్న రాజాజీ ముందుగానే యీ సమర్థనపై అసెంబ్లీ ఆమోదాన్ని ఎందుకు పొందలేదో యిప్పటికీ అర్థం కాకుండా వుంది!

కొత్త స్కీము ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో చదువు కొనే విద్యార్థులకు రోజుకు మూడు గంటలే చదువు చెప్పాలి. మిగతా సమయంలో వారి తలిదండ్రుల కుల వృత్తులు నేర్చుకొనేటట్లు ప్రోత్సాహం ఇవ్వాలి. ఉపాధ్యాయులు రోజుకు 5గంటలకు బదులు 6 గంటల చొప్పున రెండు షిఫ్టులలో పాఠాలు బోధించాలి. ఈ గంట అదనపు పనికి అదనపు జీతమిచ్చే ప్రసక్తి ప్రణాళికలో ఎక్కడా లేదు.

ఇవీ నూతన ప్రణాళికలోని ప్రధానాంశాలు.

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులంతా — కొందరు కాంగ్రెసు సభ్యులు సహితం — వీటిని తీవ్రంగా ఖండించారు.

ఈ మొదలు పదకొండు సంవత్సరాల వయస్సుగల బాలబాలికల మనస్సులు పాఠశాలల్లోనే వికసించ గలవని అనుభవజ్ఞులంతా అభిప్రాయ పడుతూంటే, అయిదు గంటల్లో వారికి చెప్పవలసిన చదువును మూడు గంటల్లో యిమిడ్చి చెప్పడం పసి పిల్లలను యాతన పెట్టడం తప్ప వేరు కాదు. ప్రాథమిక పాఠశాలల్లో చదివే బాలబాలికల మనస్సు నృత్తుల మీద లగ్నమవు తుందనుకోవడం మూర్ఖత్వమైనా కావాలి, పచ్చి మోసమైనా కావాలి.

రాజాజీ చర్చకు జవాబిస్తూ "ఈ సంస్కరణ కులాలను నిర్మూలించుటకు, ద్వేషాలను చంపడానికి ఉపయోగిస్తుంది," అని వ్యాఖ్యానించుకున్నారు. కాని ఈ రాజాజీయే 1952 జూన్ 29 వ తేదీని తమిళనాడ్ రజక మహాసభలో చెప్పిన మాటలు సరి సారి జ్ఞాపకం చేసుకోవలసి యుంది. ఆయన యిలా చెప్పారు:

"మన దేశంలో వర్ణ వ్యవస్థ వృత్తులనుబట్టి ఏర్పడింది. ఒకే కులవృత్తిచేసే వారి మధ్య స్నేహ సౌహార్దాలు త్వరగా పెరుగుతాయి. ఒకే కులం వారు ఒకే పేటలో ఉండడం కూడ వీన్నిబట్టి వచ్చిందే. ఈ విధంగా వృత్తినిబట్టి ఏర్పడిన కులాలు మన దేశంలో 800 వరకు ఉన్నాయి..."

ఈ విధంగా ఒకనైపు కుల వ్యవస్థను కొనియాడిన రాజాజీయే మరోనైపు కులాలను నిర్మూలించడం తన ఉద్దేశమని చెప్పుకుంటున్నారు! రోజు రోజుకూ మాట చెప్పే రాజాజీ నిజాయితీ పరుడని ఎవ్వరూ అనుకోరు.

"పేదలకు సహాయం చేయడానికి నేనీ సంస్కరణను తల పెట్టాను" అని కూడా ఆయన చెప్పుకున్నారు. కాని, పేదవారి బిడ్డలకు కుల వృత్తులు తప్ప ఉన్నత విద్యాభ్యాసం గాని ఉద్యోగాలుగాని పనికిరాదనే సిద్ధాంతం యీ స్కీములో రూపొందింప బడింది. రోజు రోజుకూ పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించ లేక, ఏవో కొన్ని బూటకపు స్కీములతో ప్రజలను మోసం చేయడానికి తప్ప మరెందుకూ యీ స్కీము పనికిరాదు. మనదేశంలో ప్రధాన వృత్తులైన వ్యవసాయం, చేనేత ఎంత శిథిలావస్థలో ఉన్నాయో ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే, రాజాజీ చెప్పే మాటల్లోని మోసం కనబడుతుంది.

ఇక ఉపాధ్యాయుల విషయం. ఉపాధ్యాయుల పనిగంటలను 5 నుండి 6 కు పెంచి, అదనపు పనికి అదనపు జీతమివ్వకుండా, పైపెచ్చు "ఒకే సమయంలో అసెంబ్లీ ఆమోదాన్ని ఎందుకు పొందలేదో యిప్పటికీ అర్థం కాకుండా వుంది!

కొత్త స్కీము ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో చదువు కొనే విద్యార్థులకు రోజుకు మూడు గంటలే చదువు చెప్పాలి. మిగతా సమయంలో వారి తలిదండ్రుల కుల వృత్తులు నేర్చుకొనేటట్లు ప్రోత్సాహం ఇవ్వాలి. ఉపాధ్యాయులు రోజుకు 5గంటలకు బదులు 6 గంటల చొప్పున రెండు షిఫ్టులలో పాఠాలు బోధించాలి. ఈ గంట అదనపు పనికి అదనపు జీతమిచ్చే ప్రసక్తి ప్రణాళికలో ఎక్కడా లేదు.

ఇవీ నూతన ప్రణాళికలోని ప్రధానాంశాలు.

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులంతా — కొందరు కాంగ్రెసు సభ్యులు సహితం — వీటిని తీవ్రంగా ఖండించారు.

ఈ మొదలు పదకొండు సంవత్సరాల వయస్సుగల బాలబాలికల మనస్సులు పాఠశాలల్లోనే వికసించ గలవని అనుభవజ్ఞులంతా అభిప్రాయ పడుతూంటే, అయిదు గంటల్లో వారికి చెప్పవలసిన చదువును మూడు గంటల్లో యిమిడ్చి చెప్పడం పసి పిల్లలను యాతన పెట్టడం తప్ప వేరు కాదు. ప్రాథమిక పాఠశాలల్లో చదివే బాలబాలికల మనస్సు నృత్తుల మీద లగ్నమవు తుందనుకోవడం మూర్ఖత్వమైనా కావాలి, పచ్చి మోసమైనా కావాలి.

రాజాజీ చర్చకు జవాబిస్తూ "ఈ సంస్కరణ కులాలను నిర్మూలించుటకు, ద్వేషాలను చంపడానికి ఉపయోగిస్తుంది," అని వ్యాఖ్యానించుకున్నారు. కాని ఈ రాజాజీయే 1952 జూన్ 29 వ తేదీని తమిళనాడ్ రజక మహాసభలో చెప్పిన మాటలు సరి

విజయవాడ-గుంటూరునే రాజధానిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి

రాజధానిసమస్యపై ఆంధ్ర ప్రజల ఏకగ్రీవాభిప్రాయం

విజయవాడ, జులై 30

జులై 25వ తేదీన అధికసంఖ్యాక ఆంధ్ర శాసనసభ్యులు మద్రాసులో నిర్ణయించిన విధంగా విజయవాడ-గుంటూరుల లోనే ఆంధ్రరాజధాని స్థాపించాలని కోరుతూ యావదాంధ్ర దేశంలోని ప్రజలు సభలు, సమావేశాలు, తీర్మానాల ద్వారా కోరుతున్నారు.

పశ్చిమగోదావరి జిల్లా

పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడితాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ముదునూరులో 27-7-53 వ తేదీన శ్రీ నిమ్మగడ్డ వీరరాఘవయ్య అధ్యక్షతను జరిగింది. పంచాయితీ బోర్డుల ఎన్నికల సమీక్షపై చర్చించిన అనంతరం, అధిక సంఖ్యాకులైన ఆంధ్ర శాసన సభ్యులు అంగీకారం పొందిన విజయవాడ-గుంటూరు ప్రాంతంలోనే ఆంధ్రరాజధాని ఏర్పాటు చేయాలని కోరారు.

పాలకొల్లు

శ్రీ చవాకుల సత్యంగారి అధ్యక్షతను పాలకొల్లు బళ్ళి బజారులో 27 వ తేదీన జరిగిన బహిరంగ సభలో ఆంధ్రరాష్ట్ర రాజధాని, అసెంబ్లీ సభ్యులను చేసిన నిర్ణయం దృష్ట్యా గుంటూరు - విజయవాడలలోనే స్థాపించాలని కోరుతూ తీర్మానించారు. శ్రీ ఎ. వీరాస్వామిరాజాగారు రాష్ట్ర రాజధాని సమస్యపై మాట్లాడారు. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కోరారు.

26 వ తేదీన వెలంగూడెంలో జరిగిన బహిరంగసభలో కూడా ఏకగ్రీవంగానే తీర్మానించారు. శ్రీ బళ్లెభద్రరావు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ మా సెం నరసింహమూర్తిగార్లు మాట్లాడారు.

నర్సాపురం

నర్సాపురం తాలూకా యువజన సంఘ సమావేశం 26 వ తేదీన జరిగింది. యువజన కార్యక్రమం గురించి చర్చించిన తర్వాత గుంటూరు విజయవాడలోనే రాజధాని స్థాపించాలని, ఇందులో ఆంధ్రేతరుల ప్రోద్బలం అశాస్త్రీయమని స్పష్టం చేశారు రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కూడా కోరారు.

పాలకోడేరు

భీమవరం తాలూకా పాలకోడేరు గ్రామ కమ్యూనిస్టు కమిటీవారు 25 వ తేదీన జరిపిన సమావేశంలో ఆంధ్ర రాజధాని విజయవాడ గుంటూరులలో స్థాపించాలని, రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని కోరారు.

పెనుగొండ

తణుకు తాలూకా పెనుగొండ కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ సమావేశంలో రాజమండ్రి వైశ్యులని రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలని కోరుతూ తీర్మానించారు. ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి టెలిగ్రాము లిచ్చారు.

ఈ నియోజక వర్గంనుండి ఎన్నుకోబడిన శ్రీ బసివిరెడ్డిగారు విజయవాడ గుంటూరులకు వ్యతిరేకంగా ఓటు చేసి నందుకు అన్నివర్గాలప్రజలు తీవ్రంగా నిరసిస్తూ వారికి టెలిగ్రాములు పంపుతున్నారు. పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ జవ్వాది లక్ష్మయ్యగారు, పురప్రముఖులు, పెద్దవర్తకులు 10 టెలిగ్రాములు వరకు పంపారు.

సిద్ధాంతం, యిలపర్రు, అయితం పూడి, కొవ్వాలపర్రు, వెలగలేరు పంచాయితీ అధ్యక్షులు బసివిరెడ్డిగారికి టెలిగ్రాములు యిచ్చారు. పొదలాడనుండి కూడా టెలిగ్రాములిచ్చారు.

టెలిగ్రామాలు బసివిరెడ్డిగారితో బాటు పసల సూర్యచంద్రరావు, దంతులూరి నారాయణరాజు, మల్లిరెడ్డి రామేశ్వరరావు, ప్రకాశంపంతులు గార్లకు కూడా పంపబడుతున్నాయి.

నిడదవోలు

"మద్రాసు అసెంబ్లీలో, ఆంధ్ర రాజధాని విజయవాడ - గుంటూరులకు మార్చాలనే సవరణను మెజారిటీ ఆంధ్ర సభ్యులు వ్యతిరేకించారు. దాని దృష్ట్యా విజయవాడ - గుంటూరులను రాజధానిగా అంగీకరించాలి"ని నిడదవోలు లోని ఈ దిగువ సంస్థలు, వ్యక్తులు రిపబ్లిక్ ఆధ్యక్షులు, భారత ప్రధాని, పుచ్చలపల్లి సుందరయ్య గార్లకు వెలి గ్రాములు యిచ్చారు.

పంపినవారు:

వర్తక సంఘం, బట్టలవర్తక సంఘం కిరాణా వర్తక సంఘం, పంచాయితీ బోర్డు, డాక్టర్స అండ్ స్టాఫ్ లింగమూర్తి హాస్పిటల్, కో ఆపరేటివ్ వ్యూ తాలూకా కమ్యూనిస్టు కమిటీ, నిడదవోలు పట్టణ కమ్యూనిస్టు కమిటీ, మోటారు వర్కర్సు యూనియన్, హోటల్ ప్రొప్రయిటర్స యూనియన్, పట్టణ కాంగ్రెస్ సంఘం ఠాకూరవరం పంచాయితీబోర్డు.

మూలపేట

అనకాపల్లితాలూకా మూలపేటలో 25 వ తేదీన శ్రీ లంకల కనకయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో రాజధాని విజయవాడలోను హైకోర్టు అనంతపురంలోను స్థాపించాలని కోరుతూ తీర్మానించారు. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమ సందర్భంలో పెట్టిన కేసులు ఎత్తివేసి, రాజకీయ ఖైదీలందరిని విడుదలచేయాలని కోరారు. తెలంగాణా ప్రజాసాయుధులపై జరుపుతున్న హింసాకాండను నిరసించుతూ ఈ రెండు తీర్మానాలు చేశారు.

శ్రీరామపురం

విశాఖజిల్లా యలమంచిలి తాలూకా శ్రీరామపురం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభకు శ్రీ జాజే సోమన్నగారు అధ్యక్షత వహించారు. రాజధాని సమస్యకైన, ఇతర రాజకీయ పరిస్థితులకైన శ్రీ ఇరుగంటి నారాయణరావు, శ్రీమతి రామతులశమ్మ, పి. ఆప్పారావు, గోళ్ళ నారాయణరావు గార్లు మాట్లాడారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారిని విజయవాడ రాజధానినే బలపర్చాలని కోరుతూను, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ, తుని, యలమంచిలి తాలూకాల కరువు పరిస్థితుల నివారణకు ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని, మద్య నిషేధాన్ని రద్దుచేయాలని కోరుతూను తీర్మానాలు చేశారు. సభకు 1000 మంది ప్రజలు ముఖ్యంగా స్త్రీలు వచ్చారు.

గుంటూరు

గుంటూరు మున్సిపల్ కౌన్సిల్‌లో 27 వ తేదీన శ్రీ యంగలశెట్టి తిరుపతయ్యగారు ఆంధ్రరాజధాని గుంటూరు విజయవాడలలో స్థాపించాలని ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. తీర్మానాన్ని శ్రీ టి. నాగభూషణం బలపర్చారు.

'మద్రాసు అసెంబ్లీలో 62 మంది ఆంధ్ర అసెంబ్లీసభ్యులు 4 ఓట్ల మెజారిటీతో తీర్మానించారు గనుక రాజధాని గుంటూరు-విజయవాడలలోనే (సార్వత్రిక మెజారిటీ నిర్ణయించి) నెలకొల్పాలని, వ్యతిరేకంగా ఓటువేసిన 5గురు ఆంధ్రేతర సభ్యులను పరిగణించరాదని' తీర్మానంలో కోరారు.

తీర్మానాన్ని పెమ్మరాజు ప్రసాద్, సైన్ పెమ్మరాజు రాధాకృష్ణ, కట్టూరి గార్లపు టెలిగ్రాములద్వారా పంపుటకు తీర్మానించారు.

బాపట్ల

బాపట్ల తాలూకా యువజన సంఘ కార్యవర్గ సమావేశం 26 వ తేదీన వేట పాలెంలో జరిగిన సందర్భంలో పొట్టి శ్రీరాములుగారికి జోహారు లర్పించుతూను, ఆంధ్రరాష్ట్ర రాజధాని విజయవాడలో స్థాపించాలని, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూను కలకత్తాలో ప్రభుత్వం జరిపిన నిర్బంధకాండను నిరసించుతూను తీర్మానాలు చేశారు.

కాజ

గుంటూరుజిల్లా కాజగ్రామ కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు 26 వ తేదీన సమావేశమై ఆంధ్ర రాజధాని విజయవాడ-గుంటూరులలో నెలకొల్పాలని, రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని, కలకత్తా బిలేభూలపై జరిగిన దాడిని నిరసించుతూను, తెలంగాణా లోతు నాయకులను విడుదల చేయాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

గుంటూరు

గుంటూరులోని ఆంధ్ర రాష్ట్రపెనుకబడిన జాతుల బాలుర హాస్టలు విద్యార్థుల సమావేశంలో రాజధానిగా గుంటూరు విజయవాడలనే కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

కైకలూరు

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకాలోని ఈ దిగువ ప్రజాసంఘాల వారు, ప్రముఖులు భారత ప్రధానికి ఒకమెమొరాండం పంపుతూ అధిక సంఖ్యాకులైన ఆంధ్ర శాసన సభ్యులచే మద్రాసు ఎసెంబ్లీ సమావేశంలో ఆమోదించబడిన నిర్ణయం గుంటూరు, విజయవాడ ప్రాంతాన్నే రాజధానిగా గుర్తించి భాగ్యపరచాలని కోరారు.

మెమొరాండంపై పంపినవారు:

తాలూకా రైతుసంఘం, తాలూకా కూలీ సంఘం, సాన్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్, బోర్డు హైస్కూలు ఉపాధ్యాయ సంఘం, కైకలూరు బాబూజీ ప్రజా నాట్యమండలి, త్యాగరాయ నాట్యమండలి, కైకలూరు కమ్యూనిస్టుపార్టీ, కాఫీహోటల్ సంఘం, కైకలూరు వైశ్యవర్తక సంఘం, కైకలూరు టైలర్స్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్సు అసోసియేషన్, హోటల్ వర్కర్స్ యూనియన్, రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, తాలూకా గ్రామోద్యోగుల సంఘం, కృష్ణాజిల్లా గ్రామోద్యోగుల సంఘం, తాలూకా కొల్లేటి రైతుసంఘం, తాలూకా యువజనసంఘం, తాలూకా మహిళా సంఘం, పంచాయితీ బోర్డు కైకలూరు.

ఇంకా విశాలాంధ్ర- ఆంధ్రపత్రికా విలేఖరులు, డాక్టర్లు అడ్వకేట్లు కూడా సంతకాలు చేసారు.

వీటికాపీలు నెహ్రూకు, ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు, పార్లమెంటు ప్రతిపక్ష నాయకులకు పంపబడ్డాయి.

కవుతరం

కృష్ణాజిల్లా కవుతరంలో 24 వ తేదీన విద్యార్థి సంఘ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో విజయవాడనే రాజధాని చేయటకు ఆంధ్ర శాసన సభ్యులందరు కృషి చేయాలని కోరారు.

దామరమడుగు

నెల్లూరు జిల్లా దామరమడుగు గ్రామ కమ్యూనిస్టు సమావేశం 27 వ తేదీన జరిగిన సందర్భంలో గుంటూరు-విజయవాడలలోనే రాజధాని ఏర్పరచాలని కోరుతూను, కలకత్తా బిలేభూలపై జరిగిన దాడిని నిరసించుతూను తీర్మానాలు చేశారు.

కమలాపురం

కడపజిల్లా కమలాపురం తాలూకా పొట్లదుర్తి, చిన్నదండ్లూరు, వెంకటాపురం, మాలెపాడు, హనుమనగుత్తి, మున్నూలపల్లి గ్రామాలలో ఇటీవల జరిగిన సమావేశాలలో తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఆర్. చలమారెడ్డిగారు ప్రాజెక్టుల నిర్మాణం, రాజధాని సమస్యలను గురించి మాట్లాడారు. కర్నూలు రాజధాని నిర్ణయం రాయలసీమ ప్రజల శ్రేయంకోరి చెట్లామనే వారి మాటలు బూటకాలని విమర్శించారు. నిజేశ్వరం నందికొండ ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృషిచేయాలని కోరారు.

తిరుపతిలో

తిరుపతిలో 26 వ తేదీన శ్రీ దశరథరామయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. మదనపల్లె కమ్యూనిస్టు శాసనసభ్యుల శ్రీ డి. సీతారామయ్యగారు రాజధాని సమస్యల ప్రాంతీయ సంఘం, లోక్, ప్రసోపార్టీలు ఆంధ్రరాష్ట్ర రాజధాని సమస్యపై చేసిన ప్రకటనలను గురించి వివరించారు.

మద్రాసు అసెంబ్లీలో అధిక సంఖ్యాక ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు గుంటూరు-విజయవాడ ప్రతిపాదనకు ఓటువేశారు. అందుచే విజయవాడనే రాజధానిగా గుర్తించాలని, ఆంధ్రేతరుల ఓటు పరిగణించరాదని భారత యూనియన్ అధ్యక్షుని కోరుతూ తీర్మానించారు.

విజయవాడ పౌరసభ ఏకగ్రీవ తీర్మానం

విజయవాడ, జులై 30

ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని మన్నించి గుంటూరు - విజయవాడలలో రాజధానిస్థాపనకు ఓటుచేసిన ఆంధ్ర శాసన సభ్యుల లందరిని అభినందించుతూ, జులై 25 వ తేదీన జరిగిన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి గుంటూరు విజయవాడనే రాజధానిగా నిర్ణయించాలని కోరుతూ, నిన్న సాయంత్రం విజయవాడ పురజనుల సభలో తీర్మానించారు.

నగరంలోని దాదాపు 50 వర్తక, ప్రజా, కార్మిక సంస్థల తరపున రామమోహన లైబ్రరీ హాలులో జరిగిన యీ సమావేశానికి ప్రముఖ న్యాయవాదులు శ్రీ దోర్భల శేషాద్రిశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

గుంటూరు-విజయవాడ సవరణను వ్యతిరేకిస్తూ శ్రీ ప్రకాశంగారు చేసిన నిందారూపక అసత్య ప్రచారాన్ని తీవ్రంగా నిరసిస్తూ కూడా సమావేశం తీర్మానించింది.

సమావేశంలో స్థానిక న్యాయవాది ప్రముఖులు శ్రీ కోడూరి లక్ష్మీపతి, శ్రీ ఆలీబేగ్‌గార్లు, శ్రీ కుమ్మెల శ్రీరామమూర్తిగారు తదితులు మాట్లాడారు.

శ్రీ బాగ్ ఒడంబడిక ప్రేమతో మంత్రిపదవుల పంపకాలపై ప్రజాభిప్రాయాన్ని కృత్రిమంచించి కర్నూలు నిర్ణయాన్ని చేశారనీ, రాజధాని సమస్యపై సంజీవరెడ్డిగారు యిక్కడ ఇక్కడైనా పోటీచేస్తే ప్రజల తీర్పు ఏమిటో తెలుస్తుందనీ శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారన్నారు.

శ్రీ ఆలీబేగ్ గారు మాట్లాడుతూ ప్రకాశంపంతులుగారు గత సంవత్సరం కమ్యూనిస్టులతో చేసులు కల్పినా, ఇప్పుడు సంజీవరెడ్డితో చేతులు కల్పినా మంత్రిపదవికోసమేతప్ప మేము గాదని విమర్శించారు. ప్రజాస్వామికమని కేకలువేసే సవరణకర్తలు యింత ప్రధానమైన సమస్యపైన కాంగ్రెసు కమిటీతో ఎంతమాత్రం సంప్రదించలేదని, యిదేనా ప్రజాస్వామ్యమని అన్నారు.

శ్రీ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ కమ్యూనిస్టు మిత్రులు మొదటినుండి ఒకేఒక నిర్ణయం, రాజధాని సీమసరిహద్దుల్లోకు వెళ్లరాదని నిశ్చయించుకొని ఉన్నట్లే ఇప్పుడు కూడా ఆంధ్రులందరి నిర్ణయం సాధ్యమైందన్నారు.

ఆంధ్రేతరులను నూడగట్టుకొని ఆఖరి నిముషంలో ఒకటిరెండు ఓట్ల మెజారిటీ సంపాదించిన కుట్రదారుల రాజ్యం ఎల్లాగుంటుందో వేరేచెప్పనవసరం లేదన్నారు. కాంగ్రెసు నాయకత్వం యొక్క దివాళాకోరు నిధానం వలనే విజయవాడ కమ్యూనిస్టు కేంద్రమయిన సంగతి వారుగుర్తుంచుకోవాలని అన్నారు.

కర్నూలు నిర్ణయాన్ని బలపరుచుకొనుటకు ప్రకాశంగారు విజయవాడ గుంటూరు పౌరులపై చేసిన నిందారూపక వ్యాఖ్యానాన్ని అందరూ తీవ్రంగానిరసించారు. నాయకత్వలక్షణం కొల్పోయిన యిలాంటి దివాళాకోరు రాజకీయ నాయకులు యిట్టి నీచత్వానికి ఒడికడితారనీ, యిలాంటి నాయకత్వాన్ని గుర్తించని బుద్ధిహీనుల్ని అనీ సభలో ప్రతీవారూ నిరసించారు.

జులై 25 తేదీన రాజధాని సమస్యపై 62 ఇద్దరూ అనుకూలంగాను 58 మంది వ్యతిరేకంగాను ఓటు చేసినట్లు గుర్తించాలని, అయిదు ఆంధ్రేతరుల్లు పరిగణింపరాదని, రాజధాని కవసరమగు పనులు విజయవాడ - గుంటూరులలో వెంటనే ప్రారంభించాలని కోరుతూ సభలో తీర్మానించారు.

విజయవాడ పౌరసభ ఏకగ్రీవ తీర్మానం

విజయవాడ, జులై 30

ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని మన్నించి గుంటూరు - విజయవాడలలో రాజధానిస్థాపనకు ఓటుచేసిన ఆంధ్ర శాసన సభ్యుల లందరిని అభినందించుతూ, జులై 25 వ తేదీన జరిగిన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి గుంటూరు విజయవాడనే రాజధానిగా నిర్ణయించాలని కోరుతూ, నిన్న సాయంత్రం విజయవాడ పురజనుల సభలో తీర్మానించారు.

నగరంలోని దాదాపు 50 వర్తక, ప్రజా, కార్మిక సంస్థల తరపున రామమోహన లైబ్రరీ హాలులలో జరిగిన యీ సమావేశానికి ప్రముఖ న్యాయవాదులు శ్రీ దోర్భల శేషాద్రిశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

గుంటూరు-విజయవాడ సవరణను వ్యతిరేకిస్తూ శ్రీ ప్రకాశంగారు చేసిన నిందారూపక అసత్య ప్రచారాన్ని తీవ్రంగా నిరసిస్తూ కూడా సమావేశం తీర్మానించింది.

సమావేశంలో స్థానిక న్యాయవాది ప్రముఖులు శ్రీ కోడూరి లక్ష్మీపతి, శ్రీ ఆలీబేగ్‌గార్లు, శ్రీ కుమ్మెల శ్రీరామమూర్తిగారు తదితులు మాట్లాడారు.

శ్రీ బాగ్ ఒడంబడిక ప్రేమతో మంత్రిపదవుల పంపకాలపై ప్రజాభిప్రాయాన్ని కృత్రిమంచించి కర్నూలు నిర్ణయాన్ని చేశారనీ, రాజధాని సమస్యపై సంజీవరెడ్డిగారు యిక్కడ ఇక్కడైనా పోటీచేస్తే ప్రజల తీర్పు ఏమిటో తెలుస్తుందనీ శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారన్నారు.

శ్రీ ఆలీబేగ్ గారు మాట్లాడుతూ ప్రకాశంపంతులుగారు గత సంవత్సరం కమ్యూనిస్టులతో చేసులు కల్పినా, ఇప్పుడు సంజీవరెడ్డితో చేతులు కల్పినా మంత్రిపదవికోసమేతప్ప మేము గాదని విమర్శించారు. ప్రజాస్వామికమని కేకలువేసే సవరణకర్తలు యింత ప్రధానమైన సమస్యపైన కాంగ్రెసు కమిటీతో ఎంతమాత్రం సంప్రదించలేదని, యిదేనా ప్రజాస్వామ్యమని అన్నారు.

శ్రీ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ కమ్యూనిస్టు మిత్రులు మొదటినుండి ఒకేఒక నిర్ణయం, రాజధాని సీమసరిహద్దుల్లోకు వెళ్లరాదని నిశ్చయించుకొని ఉన్నట్లే ఇప్పుడు కూడా ఆంధ్రులందరి నిర్ణయం సాధ్యమైందన్నారు.

ఆంధ్రేతరులను నూడగట్టుకొని ఆఖరి నిముషంలో ఒకటిరెండు ఓట్ల మెజారిటీ సంపాదించిన కుట్రదారుల రాజ్యం ఎల్లాగుంటుందో వేరేచెప్పనవసరం లేదన్నారు. కాంగ్రెసు నాయకత్వం యొక్క దివాళాకోరు నిధానం వలనే విజయవాడ కమ్యూనిస్టు కేంద్రమయిన సంగతి వారుగుర్తుంచుకోవాలని అన్నారు.

కర్నూలు నిర్ణయాన్ని బలపరుచుకొనుటకు ప్రకాశంగారు విజయవాడ గుంటూరు పౌరులపై చేసిన నిందారూపక అసత్య ప్రచారాన్ని తీవ్రంగా నిరసించారు. నాయకత్వలక్షణం కొల్పోయిన యిలాంటి దివాళాకోరు రాజకీయ నాయకులు యిట్టి నీచత్వానికి ఒడికడితారనీ, యిలాంటి నాయకత్వాన్ని గుర్తించని బుద్ధిహీనుల్ని అనీ సభలో ప్రతీవారూ నిరసించారు.

జులై 25 తేదీన రాజధాని సమస్యపై 62 ఇద్దరూ అనుకూలంగాను 58 మంది వ్యతిరేకంగాను ఓటు చేసినట్లు గుర్తించాలని, అయిదు ఆంధ్రేతరుల్లు పరిగణింపరాదని, రాజధాని కవసరమగు పనులు విజయవాడ - గుంటూరులలో వెంటనే ప్రారంభించాలని కోరుతూ సభలో తీర్మానించారు.

ఐ.రా.స.లో చైనాను చేర్చుకోరాదట

స్టీవెన్సన్ ప్రకటన

లండన్, జులై 28

ఐ. రా. స. లో చైనాను ఈసమయంలో చేర్చుకోడానికి తానుపూర్తిగా వ్యతిరేకినని అడ్లాయి స్టీవెన్సన్ (డెమొక్రటిక్ పార్టీ నాయకుడు) నేడు పత్రికా విలేఖరులతో సంభాషించుతూ తెలియ జేశాడు.

చైనా మున్ముందు ఏంచేయనున్నదో దాని ఉద్దేశాలు తెలుసుకోకుండా, పెకింగ్‌ను చిరునవ్వుతో కౌగలించుకోడం పనికిరాదని స్టీవెన్సన్ అన్నాడు.

"ఆసియాలో రాజకీయ పరిష్కారం పట్ల రాజకీయ విజ్ఞతకు ఒక ముఖ్య సవాల్" అని స్టీవెన్సన్ అన్నాడు.

యుద్ధాన్ని పరిష్కరించడంకన్నా యుద్ధం చేయడమే సులభమనికూడా అతనన్నాడు.

కొరియా యుద్ధం అంతమయినం దుకు సంతోషించుతున్నా, సంధి తథ్యమోకాదో చెప్పలేం. ఆలాగే యుద్ధ బైదీలమార్పిడి, ఆసియాలో రాజకీయ పరిష్కారమూ అనిశ్చితమైన విషయాలు - అని స్టీవెన్సన్ అన్నాడు.

కొరియా యుద్ధంలో అమెరికా లక్షా 40 వేల మందిని నష్టపోయిందని చెప్పాడు.

నెహ్రూకు 49 మంది ఆంధ్ర శాసనసభ్యుల విజ్ఞాపన

మద్రాసు, జులై 28

విజయవాడ-గుంటూరు ప్రాంతంలో ఆంధ్ర రాజధాని పుండాలని అధికసంఖ్యాకులైన ఆంధ్ర శాసనసభ్యుల అభిమత మని మద్రాసు చర్చలద్వారా వెల్లడైందని వివరిస్తూ, ఈవేళ 49 మంది శాసనసభ్యులు ప్రధాని నెహ్రూకు ఒక మెమొరాండం పంపించారు.

మెమొరాండం పూర్తి పాఠం ఇది.

ఆంధ్ర ప్రాంతంనుండి శాసనసభకు ఎన్నికైన మేము ఆంధ్ర ప్రభుత్వ తాత్కాలిక రాజధానిపై ఇటీవల మద్రాసు శాసన సభలో జరిగిన చర్చకు సంబంధించిన ఈ క్రింది వాస్తవ విషయాలను మీ ముందు పెడుతున్నాం. వీటిని మీరు శ్రద్ధగా పరిశీలించి ఒక నిర్ణయానికి వస్తారని ఆశిస్తున్నాం.

జూన్ 8 వ తేదీన జరిగిన మద్రాసు శాసన సభా సమావేశంలో ప్రజాభిమతానికి విరుద్ధంగా చేసిన కర్నూలు నిర్ణయాన్ని పత్రికలు, బహిరంగసభలు తిదితర పద్ధతులద్వారా ఆంధ్రప్రజలలో అత్యధిక సంఖ్యాకులు తిరస్కరించారు. అనంతర శాసన సభలో వివిధ పార్టీలకు చెందినవారు ఆంధ్రరాష్ట్ర బిల్లు చర్చించే సందర్భంలో మళ్ళీ రాజధాని సమస్యను తిరగదోడవలసి వచ్చింది.

జులై 25 న జరిగిన శాసనసభా సమావేశంలో తాత్కాలిక రాజధాని గురించి వచ్చిన వివిధ ప్రతిపాదనలు చర్చించబడి ఓటింగుకు పెట్టబడ్డాయి. ఈ సమస్యపై చర్చలు జుగేముందు, ఇని పూర్తిగా ఆంధ్రులకు సంబంధ

మరొక ఇద్దరు తెలంగాణా ప్రజాసేవకులకు ఉరిశిక్ష

నిరపరాధులపై కాంగ్రెసు కోర్టులలో హత్యానేరాల ఆరోపణ

నల్లగొండ, జూలై 28

కాంగ్రెసు ప్రభుత్వం హయాములో ప్రజాసేవకులకు ఉరిశిక్షలు ఎంతచౌకగా పంచబడుతున్నాయో ఈ ఘటనలు వేనోళ్ళతో చెప్తున్నాయి. నల్లగొండ సెషన్సుకోర్టు ఈ నెల 21 వ తేదీన మరల ఇద్దరు ప్రజాసేవకులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

డి. వరహారి మరి ఏడుగురిపై మోపబడిన జనగామ తాలూకా, తరిగొప్పుల గ్రామం భూనీకేసు జులై 20 తేదీన నల్లగొండ సెషన్సు జడ్జీ ఎం. ఎ. పాపారుఖి ముందు విచారణకు వచ్చింది. 21 వ తీర్పుయిస్తూ, సెషన్సు జడ్జీ శ్రీ డి. వరహారి, ఎరుకల ఎల్లయ్యగార్లకు ఉరిశిక్ష విధించారు. మిగతా 6 గురు ఉచ్చెంతుల రాములు, నర్సేట రాజయ్యగార్లపై యితర కేసులుండటంవల్ల వదలలేదు.

ఈకేసు సందర్భంలో ప్రజాసేవకులు రెండు సంవత్సరాలనుండి జైలు జీవితం అనుభవిస్తున్నారు.

శ్రీ నరహరిపై 1952 లో ఒక హత్యకేసులో 20 సంవత్సరాల శిక్ష విధించారు—హైకోర్టు అప్పీలు నిరాకరించినందున, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పై అప్పీలుచేయడం, సుప్రీంకోర్టు అప్పీలును అంగీకరించటం జరిగింది.

4½ సంవత్సరాల జైలుజీవితం తరువాత శ్రీచింతలఅంజయ్య గారిపై భూనీకేసు రద్దు

నల్లగొండ మున్సిపు మేజస్ట్రేటు జులై 20వ తేదీన శ్రీచింతల అంజయ్యగారిపై మోపబడిన రహదారి కాలం కాటి భూనీ కేసు నిరాధారమని కొట్టివేస్తూ, వెంటనే చింతల అంజయ్యను విడుదల చేయాలని తీర్పుయిచ్చారు.

శ్రీ చింతల అంజయ్యగారు జనవరి 1949 లో అరెస్టు చేయబడ్డారు. వీరిపై 1947 లో చర్ల గౌరారం గ్రామానికి సంబంధించిన భూనీ కేసును స్పెషలు మిలటరీ ట్రిబ్యునల్ లో నడిపి ఉరిశిక్ష విధించారు. 1950 లో హైకోర్టు ఈ కేసునుపునర్విచారణచేయాలని ఉత్తర్వు యిచ్చిన ఫలితంగా, అప్పటి నుండి సెషన్సుకోర్టులో వుండి 20 న నల్లగొండ మున్సిపు మేజస్ట్రేటు ముందు విచారణకు వచ్చింది. ప్రాసిక్యూషను సాక్షులు ఒకరు ఈ సంఘటన అసలు పోలీసు చర్యల తరువాత జరిగిందని, మరొకరు అంతకుముందే ఒరిగిందని, అయితే నిందితుని గురించి మాకు సరిగా తెలియదని చెప్పివుండుట మేజస్ట్రేటు, కేసు నిరాధారమని కొట్టివేశాడు.

ఇలాంటి నిరాధారమైన కేసులో చింతల అంజయ్యగారిని ప్రభుత్వం 4½ సంవత్సరాలు జైల్లో పెట్టింది. ఇలాంటి కేసులు యింకా అనేకం విచారణలో వున్నాయి.

ఈ కేసులో రాఘవ రంగారావు గారు డిఫెన్సు వకీలుగా పనిచేశారు.

3 సంవత్సరాల జైలుజీవితానంతరం శ్రీ గాలిరెడ్డిగారిపై భూనీకేసు రద్దు

3 సంవత్సరాలుగా గాలిరెడ్డిగారిపై నడుస్తున్న భూనీ కేసు జులై 4 తేదీన నల్లగొండ సెషన్సు జడ్జీముందు విచారణకు వచ్చి, కేసు రుజువుకానందున, కేసు కొట్టివేయబడి, గాలిరెడ్డిగారు విడుదల చేయబడ్డారు.

శ్రీ గాలిరెడ్డిగారిది జనగామ తాలూకా వడ్లకొండ గ్రామం. వీరి అడే గ్రామంలో జరిగిందని చెప్పబడిన హత్యకేసులో 1950 లో అరెస్టు చేయబడ్డారు. ఆయితే వీరిపై ఈ కేసు మొదలే పెట్టక 2 సంవత్సరాలు డిపెన్సు నులో పెట్టి, తీరా విడుదలయ్యే సమయానికి ఈ కేసు పెట్టారు. శ్రీ గాలిరెడ్డిగారి తరపున శ్రీ కట్టా రామిరెడ్డి వకీలుగా వాదించారు.

(శ్రీ) వెంకటరెడ్డిగారిపై కేసు రద్దు

శ్రీ వెంకట్రరెడ్డిగారు ఇబ్రహీంపట్నం తాలూకా ఆర్గనైజరు. వీరు తమ సామాన్య జీవితంనుండి బయటికి రాగానే వీరిపై ఆయుధం కేసుపెట్టి అరెస్టు చేశారు. కేసు నడిపి 6 మాసాల శిక్ష ఇబ్రహీంపట్నం తాలూకా మేజిస్ట్రేట్ విధించారు. హైకోర్టు బాసు జిల్లా సెషన్సు కోర్టులో అప్పీలు చేయబడి' వెంకటరెడ్డిగారిని జామానుపై వదిలారు. 28-7-53 న జిల్లా సెషన్సు జడ్జీముందు కేసు నడిపి, వెంకటరెడ్డిగారిని శాంతి భద్రతలను భంగంచేసే అలవాటుపడిన నేరస్తుడుగా తీర్పు యిస్తూ రు. 500/ ఱ పూచీ కత్తులపై విడుదల చేశారు.

ఇబ్రహీంపట్నం తాలూకా రైతు కార్యకర్తలు శ్రీ గిల్లామోని చంద్రయ్య, వ్యాఖ్యం కాదట ఆందుచేత వారంగీకరించలేదు.

"రోడ్ ట్రాన్స్‌పోర్టుశాఖ ప్రభుత్వ దాయాన్ని తెచ్చే శాఖ గనుక బోనసు నివ్వకక్కరలేదని ప్రభుత్వం అంటూంది. కాని ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ శాఖుద్యోగి పనివాళ్ళకి, సారాబట్టీల పనివారికీ బోనసు విస్తూనేవుంది. అశక్కడ ఇవ్వడానికిలేని అభ్యంతరం ఇశ్కడెందుకో తెలియదు.

"బస్ ఛార్జీలు ఎక్కువ చేయడం ఒక్కటేగాక, పనివారు అదనపు గంటలు పనిచేయడం కూడా ప్రభుత్వానికి ఎక్కువ లాభాలు రావడానికి కారణమే. అందుకే కార్మికులు బోనసును నడుగుతున్నారు.

"రోడ్ ట్రాన్స్‌పోర్టు పనివారి పిల్లలకే అధిక జీతాల నిస్తున్నామన్న ప్రభుత్వ వాదనకూడా చెల్లదు. ఏమంటే కేంద్ర ప్రభుత్వపు జీతాల కమీషన్ సూచనల ననుసరించి స్కిల్డ్ సెమిస్కిల్డ్, అన్ స్కిల్డ్ పనివారికి 182 రు; 116 రు; 110 రూపాయలు జీతాలు ఇవ్వాలి. కాని ప్రభుత్వం ఇస్తున్నది దానికంటె చాలా తక్కువగా వుంది. కనుకనే కార్మికులు బోనసును డిమాండు చేస్తున్నారు.

"సమ్మెప్రారంభం అయితే దానిలో 5 వేలమంది కార్మికులు పాల్గొంటారు. యూనియను తెగువులను ధాంతంగా పరిష్కరించుకోవాలనే అభిలషించింది. కాని, ప్రభుత్వం సమ్మె తప్పనిసరి చేసే పరిస్థితులను కల్పిస్తూంది. సమ్మెకమిటీ 20 వ తేదీన నిశ్చయించినట్లు ఆగస్టు 10 వ తేదీన సమ్మె ప్రారంభం అవుతుంది. తప్పదు." (ఎ. ఎస్. ఎన్.)

పత్తికొండలో అనావృష్టి

పత్తికొండ, జులై 24

కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలో ఆక్కడక్కడ కొద్దిగా పడిన వర్షానికి నిర్వేదం వేసినారు. ముందు వేసిన పైర్లు వాడిపోతున్నవి. కొన్ని పొలాల్లలో కొన్ర పైర్లు అసలే పోయినవి. పైర్లకు గొంగళిపురుగు పట్టినది.

పేదరైతుల దగ్గర తిండిగింజలు ఆయి పోయినవి; పశువులకు మేతలేదు. పనులు దొరకక పేదలు అల్లాడుతున్నారు. ధాన్యం ధరలు పెరిగిన ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి నశించినది. సామాన్య మధ్యతరగతి రైతుల పరిస్థితి పడిపోయినది.

నిరుపేదలకు పనులు కల్పించేందుకై ఇప్పటినుండే ప్రభుత్వంవారు చర్యలు తీసుకోవాలని తాలూకా క్షామనివారణ కమిటీ అధ్యక్షులు హెచ్. శ్రీరాములుగారు వ్రాస్తున్నారు.

బుగవంక బంజరు సాగుదల నిషేధం

కడప, జులై 26

కడప పట్టణంలోనుండి పశ్చిమాగు కాల్వకు ఆటంకం కలిగి, మలేరియా వ్యాపిస్తుందనే కారణంచేత ఇచ్చటికి సమీపంలోని బుగ్గవంక సాగు చేయరాదని ఉత్తర్వు చేశామని నిన్న టి.నం జిల్లా కలెక్టరు 'విశాలాంధ్ర' విలేఖరితో మాట్లాడుతూ అన్నారు. మలేరియా వ్యాపిస్తుందని అందుకు సంబంధించిన డిపార్టుమెంటు ద్వారా మీకు రిపోర్టు వచ్చిందా? అని ప్రశ్నించగా, అటువంటిదేమీ రాలేదన్నారు; ఇదివరలో వుండిన కలెక్టరు ఆదిశంగా వుత్తర్వు జారీ చేశారని, దానినిబట్టి మాత్రమే తాము అలా చేశామని చెప్పారు. (వి. వి.)

పి. ఎల్లయ్య, సి. వెంకటరెడ్డి గార్లపై రెండు హత్యానేరాలు మోపి మూడు మాసాలు జైలులో పెట్టి జామానుపై వదిలారు. గత 9 మాసాల నుండి చార్జీషీటు తయారు కాలేదనే సాకుతో కోర్టుమట్టూ తిప్పుచున్నాను.

రోడ్ ట్రాన్స్‌పోర్టు పనివారి రాయబారాల వైఫల్యం

ఆగస్టు 10 వ తేదీన సమ్మె తప్పనిసరిచేయబడిందని యూనియన్ అధ్యక్షుని ప్రకటన

హైద్రాబాద్, జులై 27

"హైద్రాబాద్ రోడ్ ట్రాన్స్‌పోర్టు పనివారికి ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటుకు మధ్యనున్న విభేదాల పరిష్కారానికై హైద్రాబాద్ ప్రభుత్వం యొక్క ప్రోత్సాహంతో ప్రారంభమైన రాజీసంప్రతింపులు విఫలం అయ్యాయి. రాజీకుదరలేదు. ఈ పరిస్థితులలో ఆగస్టు 10 నాడు సమ్మె ప్రారంభించడం తప్ప మాకు మరో పరిష్కార మార్గంలేదు." అని రోడ్ ట్రాన్స్‌పోర్టు పనివారి యూనియన్ అధ్యక్షులు సయ్యద్ ఖాశిం నేడు పత్రికా విలేఖరుల సభలో స్పష్టపరిచారు.

సయ్యద్ ఖాశిం జరిగిన ఘటనలను విపరిస్తూ ఇలా అన్నారు.

"కార్మికులు సమ్మె నోటీసులో తమ కోరికలను తెలిపారు. చేసిన పనికి బోనసును నివ్వాలన్నారు. సమానమైన పనికి సమానవేతనం, వారానికి 42 గంటల పని; ఆదనపు పనికి ఆదనపు జీతం, మరమ్మతులు చేసేవారి విషయములో ఫ్యాక్టరీ చట్టాన్ని అమలుజరపడం, గృహావసతి నిర్మాణం; సర్వీసును గుర్తించడం మొదలగు కోరికలను తెలుపుకొన్నారు. కాని ప్రభుత్వం దృష్టిలో బోనసు, సమాన జీతం, ఇంటికి వెళ్ళి వచ్చేటందుకు బస్ పాసులు, కొన్ని తరగతుల వారి జీతాల పునరాలోచన చేయాలనడం

కాంగ్రెసు సభ్యుని విమర్శ

ఆర్. ఎస్. ఆర్యాగం (కాంగ్రెస్) మాట్లాడుతూ మెజారిటీ ప్రజలు యీ స్కీమును వ్యతిరేకిస్తున్నారనిచెప్పారు. స్కీమును ఉపసంహరించ వలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

చర్చకు ముఖ్యమంత్రి రాజగోపాలాచారి సమాధానం చెబుతూ, ఇలా అన్నారు:

"రాజకీయ వాతావరణంలో ఈ స్కీమును చర్చించడం విచారకరం. ఇలాంటి విషయాలపై పోట్లకు పెద్ద విలువ వుండదు.

ఈ స్కీము బీదలకు సహాయపడుతుందని నేను నమ్ముతున్నాను. పిల్లవాడు, అతని తలిదండ్రులు భారీ సమయాన్ని లాభసాటి పనులకు ఉపయోగించుకోడానికి, పిల్లలను స్కూలుకు పంపటానికి కూడా ఇంటులో అవకాశ ముంది.

ప్రాథమిక పాఠశాలల్లో మోసం జరుగుతున్నది. కొన్ని స్కూళ్ళలో ముగ్గురు టీచర్లు 5 క్లాసులు చూస్తున్నారు. ఈ స్కీము అమలువల్ల కనీసం ఒక క్లాసుకు ఒక టీచరైనా ఏర్పడితే, నేను అందుకైనా సంతోషిస్తాను.

శ్రమ చేయాలన్న భావానికన్నా, స్కూలు గంటల తగ్గింపుకే స్కీములో ప్రాధాన్యత వుంది. శ్రమ కార్యక్రమంలో పరీక్షలు వుండవు. అందుచేత పిల్లల విద్యాభివృద్ధి కొరవడుతుందన్న అభిప్రాయానికి తావులేదు.

ఈ స్కీము మణిలాంటిది. ప్రతిక్షులు ప్రేమించలేరు, సానుభూతితో చూడలేరు. అందుచేత వారు ఈ మణిని చూడలేరు. జేపీక్ విద్యావిధాన నిపుణుడు డాక్టర్ జార్జ్ హంసేన్ ఈ స్కీమును సెచ్చుకున్నారు. గాంధీజీ కలలను సఫలం చేయడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు ఆయన అభిప్రాయ పడ్డారు. దక్షిణ భారత ఉపాధ్యాయుల సంఘం, మద్రాసు టీచర్సు గిల్డు అభ్యర్థనమేరకూడా స్కీము సూత్రాలు సర్కులరుచేసినట్లు చెప్పారు.

ఈ కొత్త విధానం కులాలను ప్రోత్సహిస్తుందని ప్రతిక్షులంటున్నారు. వాస్తవానికి ప్రజలకు తెలియకుండానే కులప్రక్రియ జాలి, అంతరాయాన్ని స్కీము అమలుకు వాయిదా వేయాలని సూచించారు.

శ్రీ యస్. వి. ఆదిత్యన్ మాట్లాడుతూ, నూతన స్కీములో ఎల్లలు ప్రయోజనం చేయడానికి అవకాశం కన్పించ బడిందని ఆది రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. నిపుణుల కమిటీని నియమించాలనే సూచనను బలపరిచారు.

విద్యాశాఖమంత్రి డాక్టర్ నుల్లపరెడ్డి కృష్ణారావుగారు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ పరిమిత కాలంలో బిడ్డలకు బడ్జెట్ కరపడం ప్రభుత్వ కర్తవ్యమని, ఈ స్కీము అందుకు తోడ్పడుతుందని అన్నారు.

డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ నిపుణులసంఘాన్ని నియమించాలని కోరుతూ, విద్యా సంస్కరణలపై రాజకీయుల ప్రభావం పుడరాదన్నారు. శాసనసభలో చర్చించకముందే కొత్త స్కీము కాంగ్రెసు పార్టీ ఆమోదాన్ని పొందటం విచారకరమన్నారు.

కొత్తస్కీము క్రింద బడిగంటలను మూడు గంటలకు తగ్గించడాన్ని ప్రస్తావించి, ఈ 3 గంటలలో టీచర్లు విద్యాబోధన చేయగలరా అన్నది అసలు ప్రశ్న అన్నారు. ప్రతి పిల్లవాడు తన తండ్రి వృత్తినే అనుసరించాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదన్నందుకు తాను సంతోషిస్తున్నానన్నారు.

"సెకండరీ విద్యా విచారణసంఘం తరపున మేము హైస్కూలు విద్యార్థులకు ప్రశ్నావళి పంపుతూ, మీకు ఏ ఉద్యోగం ఇష్టం అని అడిగాము. అధిక సంఖ్యాకులు తమ తల్లిదండ్రుల వృత్తులలో ఏనిభంగానూ సంబంధం లేని వృత్తులపై అభిలాష వెల్లడించారు. గ్రామాలలో బిడ్డలు స్థానికంగా పనులు వెతుక్కోవాలని అంటున్నారు. నిరక్షరాస్యులైన గ్రామీణుల వర్గం నుంచి బిడ్డలుఏవృత్తులు వెతుక్కోగలరు? అలాంటి గ్రామీణులకు బిడ్డలను అప్పజెప్పడం సరియైన పద్ధతేనా?

అందుచేత, ఈవిషయాన్ని నిపుణుల కమిటీ పరిశీలించాలి. ఇందుకు ప్రభుత్వం అంగీకరిస్తే, రాజనీతిజ్ఞత అనిపించుకుంటుంది."

చర్చకు ముఖ్యమంత్రి రాజగోపాలాచారి సమాధానం చెబుతూ, బేసిక్ విద్యా విధానానికి అనుగుణంగా ప్రస్తుత విద్యావిధానంలో తాము చిన్న మార్పులు మాత్రమే చేశామన్నారు. స్కూళ్ళలో ప్రవేశపెట్టిన స్కీమును ఆపివేసి, నిపుణుల కమిటీ వేయడానికి తాను అంగీకరించ జాలనన్నారు. ఒకటి, రెండు తరగతులనుండి సంపూర్ణ విద్యాభివృద్ధి కొరవడుతుందన్న అభిప్రాయానికి తావులేదు.

నా

ఐ. రా. స.లో చైనా ప్రవేశ సమస్య: డల్లెస్ ప్రకటనపట్ల బ్రిటన్‌లో అసంతృప్తి

పార్లమెంటులో బట్లర్‌పై ప్రశ్నల పరంపర

లండన్, జులై 29

విక్టోరియా సమితిలో చైనాను చేర్చుకొనే సమస్యపై కామన్సు సభలో నేడు తీవ్రవాగ్వాదం జరిగింది. తాత్కాలిక ప్రధాని రిచర్డు బట్లర్‌ను ప్రతిపక్ష సభ్యులు నిశితంగావిమర్శించారు. ఈసమస్యపై ప్రశ్నల పరంపర కురిపించి చర్చలోకి ఈడ్వ ప్రయత్నించినా బట్లర్ ఖచ్చితమైన సమాధానం ఈయలేదు. కొరియా యుద్ధవిరమణానంతరం జరిగే రాజకీయ సమావేశ సమయంలోగాని, దాని తర్వాతిగాని బ్రిటన్ ఈ సమస్యపై ఒక నిర్ణయం చేస్తుందని బట్లర్ తెలియజేశాడు.

"విక్టోరియా సమితిలో చైనాను చేర్చుకోవడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించింది" అని అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ చేసిన ప్రకటనను లేబర్ పార్టీ సభ్యుడు వుల్ఫ్రోవాట్ ఊటపారించాడు.

విక్టోరియా సమితి చర్చలలో బ్రిటన్ పాల్గొనే సమయంలో పార్లమెంటు వాయిదా పడుతుందనీ, ఆ సమయంలో ప్రభుత్వానికి పార్లమెంటు అభిప్రాయం తీసుకొనే అవకాశంవుండదనీ, అందుచేత "మీరువిక్టోరియా సమితి సమావేశంలో అమెరికా ఒత్తిడికి లొంగిపోరని మేమా నిస్తారా? పార్లమెంటు రెండు సభలు ఆమోదించిన విధానాన్నే అవలంబించుతారా?" అని వుల్ఫ్రోవాట్ ప్రశ్నించాడు.

కొరియా రాజకీయ సమావేశ సమయంలోగాని, సమావేశానంతరంగాని చైనాను విక్టోరియా సమితిలో చేర్చుకొనే విషయం నిర్ణయించుతామని ఇదివరలో విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ చెప్పిన మాటలనే బట్లర్ పునరుద్ఘాటించాడు.

"కొరియా రాజకీయ సమావేశాన్ని ఏర్పరచుకున్న ఐ. రా. స. జనరల్ అసెంబ్లీని, కొరియా రాజకీయ సమావేశాన్ని జరగనీయండి. అందాకా ఈ విషయమై వేచియుందాం." అని బట్లర్ సమాధానం చెప్పాడు.

తర్వాత ఫిలిప్ నోయెల్ బేకర్ అడిగిన ప్రశ్నకు సభలో ఉద్రేకం హెచ్చింది.

"ఏదో ఒక దేశంయొక్క రాజకీయ లేక సైనిక ప్రయోజనాలకుగాక, ఐ. రా. స. మూల సూత్రాలకోసం కొరియా యుద్ధంలో విక్టోరియా సమితి సభ్యత్వ దేశాలు పోరాడాయి అందుచేత రాజకీయ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులు ఇలాంటి (చైనా) సమస్యలపై విక్టోరియా సమితి మాండేట్‌ను శిరసావహించాలని మన ప్రతినిధులు కోరతారా?" అని నోయెల్ బేకర్ అడిగాడు.

బట్లర్ తిరిగి, జనరల్ అసెంబ్లీ సమావేశం వరకు వేచియుండాలనే సమాధానాన్నే చెప్పాడు. అందాకా ఏ ఒక్క ప్రత్యేక ప్రభుత్వం తన అభిప్రాయాలు బయటపెట్టరాదన్నాడు. ఈవిషయంలో బ్రిటన్ బాగా సంప్రదింపులయ్యే వెసులుబాటున్నదట.

ఒక ప్రక్క అమెరికా ఈ విషయమై ఖచ్చితమైన ప్రకటనలు చేస్తుంటే బ్రిటన్ మాత్రం తన అభిప్రాయం ఎందుకు ప్రకటించరాదని ఆర్థర్ హెండర్సన్ ప్రశ్నించాడు.

రాజకీయ సమావేశానికి, అమెరికాతోబాటు ఏ కారణాలతో బ్రిటన్ వెళ్ళనున్న సమయంలో, అమెరికా ఇలా ప్రకటనలద్వారా తొందర్పాటు బాధ్యత వహించడం దురదృష్టకరం గాదా? అని హెండర్సన్ ప్రశ్నించాడు.

"ఈ విషయంలో ఇంతకన్న మరేమీ చెప్పను" అని బట్లర్ సమాధానం చెప్పగా అసమ్మతిగా ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు జరిచారు.

ఇవాళ రాత్రి తిరిగి ఈ విషయం చర్చకు తీసుకుని వస్తానని లేబర్ పార్టీలోని అతివాద సభ్యుడు టామ్ డ్రీబర్గ్ తెలియజేశాడు.

లార్డ్స సభలో నిశిత విమర్శ

లండన్, జులై 29

నిన్న చైనాను గురించి డల్లెస్ చేసిన ప్రసంగాన్ని, లార్డ్ససభలో లిబరల్, లేబర్ పార్టీలకు చెందిన సభ్యులు నిశితంగా విమర్శించారు.

"ఇలాంటి బహిరంగ ప్రకటనను ఈ సమయంలో డల్లెస్ ఎందుకు చేశాడో శాస్త్ర అగ్గం కావడం లేదు. చైనాను విక్టోరియా సమితిలో చేర్చుకునే సమస్య వచ్చినపుడు బ్రిటన్ చైనా ప్రభేదాన్ని బలపరుచుతుందని నమ్ముతున్నాను." అని లార్డ్ హెండర్సన్ అన్నాడు.

లార్డ్ హెండర్సన్ అభిప్రాయాన్ని లిబరల్సు బలపరుచుతున్నారని లార్డ్ లేటన్ (లిబరల్) తెలియజేశాడు.

"అన్నిదేశాలు ఐ. రా. స.లో ఉండాలని మా అభిప్రాయం. మరో విధంగా సమిష్టిగా పనిచేయడం సాధ్యంగాదు" అని అతిడన్నాడు.

అగ్రరాజ్య నాయకుల సమావేశం

అమెరికాను బ్రిటన్‌కోరలేదు

వాషింగ్టన్, జులై 29

మ్యాను అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులసభకు మినహా, అగ్రరాజ్యాల నాయకుల సమావేశం జరపాలని బ్రిటన్ అమెరికాను కోరలేదని, అమెరికా ప్రభుత్వ ప్రతినిధి జేమ్సు హాగర్టీ తెలియజేశాడు.

అగ్రరాజ్యాల నాయకుల సమావేశం జరగాలన్న అభిప్రాయానికి తామింకా సుముఖులమే ననిబట్లర్ బ్రిటిష పార్లమెంటులో నేడు చెప్పాడు. ఆ ప్రకటనను గురించి ప్రశ్నించగా హాగర్టీ పై విధంగా బదులిచ్చాడు.

ఉపరాష్ట్రపతి ఢిల్లీ ఆగమనం

రెండు నెలల విదేశ పర్యటన అనంతరం

న్యూఢిల్లీ, జులై 30

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అమెరికా, కెనడా, బ్రిటన్, యూరప్‌లలో రెండు నెలల పర్యటన అనంతరం ఈవేళ ఢిల్లీ చేరుకొన్నారు.

కలకత్తాలో పార్లమెంటు ఉపఎన్నిక

కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీమతి అరుణ ఆసఫాలీ పోటీ

కలకత్తా, జులై 28

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ మరణంవలితంగా కలకత్తాలో ఏర్పడిన ఖాళీ స్థానంలో పార్లమెంటుకు శ్రీమతి అరుణ ఆసఫాలీని తమ అభ్యర్థిగా నిలబెట్టడానికి కమ్యూనిస్టుపార్టీ పశ్చిమ బెంగాల్ కమిటీ నిర్ణయించింది.

ఈ ఉప ఎన్నికలో శ్రీమతి అరుణ అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా వామపక్షాలన్నింటినీ కోరడానికి రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ నిశ్చయించింది.

మాస్కోలో శ్రీమతి అరుణ

బొంబాయి, జులై 27

ప్రస్తుతం మాస్కోలో ఉన్న శ్రీమతి అరుణ ఆసఫాలీ మరికొంతకాలం అక్కడే ఉండటానికి నిర్ణయించుకొన్నదని ఇక్కడకు చేరిన వార్తను బట్టి తెలుస్తోంది.

శ్రీమతి అరుణ ఒక మాస్కో ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్‌కొనికి సంబంధించిన వ్యాధికి చికిత్స పొందుతున్నారు.

చైనాలో అల్పసంఖ్యాకులకు స్వతంత్ర ప్రతిపత్తి

లండన్, జులై 29

యూనాన్ రాష్ట్రంలోని "తాయి" ప్రజలకు ఇతర అల్పసంఖ్యాక ప్రజలకు స్వతంత్ర ప్రతిపత్తిని (అటానమస్ ప్రభుత్వాలు) ఇచ్చినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

దీని రాష్ట్రానికి మాంగ్లిమ్ అనే పురాతనవస్తు పట్టణం వుంటుంది. ఇది పాతబర్మారోడ్డుపైన, బర్మా సరిహద్దుకు 65 మైళ్ళ దూరంలోవుంది. స్వతంత్ర ప్రతిపత్తి పొందిన ఈ ప్రాంతపు పశ్చిమ దక్షిణ సరిహద్దులు బర్మాకు ఆనుకొని వున్నాయని పెకింగ్ రేడియో లెలియజేసింది.

ప్రేమచంద్ మరణం పట్ల విచారం

ప్రముఖ రచయిత సంతాపసభ

హైదరాబాద్, జులై 30

ప్రేమచంద్ మరణం పట్ల విచారం వ్యక్తంచేస్తూ ఆంధ్ర రచయితల సంఘం ఒక సంతాపసభ జరిపింది. ఈ సభలో ప్రేమచంద్ రచనలు, ఆయన వ్యక్తిత్వం గురించి ప్రముఖ రచయితలు ప్రసంగించారు.

ప్రేమచంద్ చిత్రపటం ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్, జులై 30

ప్రేమచంద్ చిత్రపటాన్ని ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటుచేయాలని ఆంధ్ర రచయితల సంఘం నిర్ణయించింది.

ట్రామ్‌చార్జీల ఉద్యమం విరమణ: ప్రతిఘటనా కమిటి నిర్ణయం

కలకత్తా, జులై 29

కలకత్తా నగరంలో మామూలు పరిస్థితులు వర్ధిల్లేందుకు దోహదం చేసే దృష్టితో 29 రోజులుగా సాగుతున్న ట్రామ్‌లను నిషేధించాలన్న ఉద్యమం నేటినుండి ఉపసంహరించడానికి ప్రతిఘటనా కమిటీ నిశ్చయించింది.

ఈ విషయాన్ని పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రతిఘటనా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ చంద్ర బెనర్జీ ప్రకటించుతూ తమ ఆయిదు కోర్కెల కోసం ఆందోళన మాత్రం ఇకముందు కూడా కొనసాగగలదని తెలియజేశారు.

ప్రతిఘటనా కమిటీ సలహాపై ట్రామ్‌వే సమ్మె కమిటీ కార్మిక సమ్మెను విరమించుకోడానికి తీర్మానం చేసింది. అయితే ఈ నిర్ణయం లేపుపుదయం జరిగే ట్రామ్‌వే కార్మికుల జనరల్ బాడీ సమావేశ ఆమోదానికి పెట్టబడుతుంది.

ఈ లోపున ప్రభుత్వం ప్రజల డిమాండ్లను సాధ్యమైనంత త్వరలో ఆమోదించి, మరల ప్రత్యక్ష చర్యకు గడంగవలసిన పనిలేకుండా చేయగల దనే ఆశాభావాన్ని డాక్టర్ బెనర్జీ వెలిబుచ్చారు.

ఆయనకే ఇంకా ఇలా ఉన్నాయి:

ఈ తగాయిదా న్యాయ సమ్మతంగానూ గౌరవప్రదంగానూ పరిష్కారం కావాలని మాత్రమే కోరుతున్నాం. మరల తన కర్తవ్యనిర్వహణలో ప్రభుత్వం విఫలమైన పక్షంలో ప్రభుత్వం సెక్రటేరియట్ వద్దకు 144 వ సెక్షన్ ధిక్కరించి యాత్రను నడుపుతాం."

ప్రభుత్వ సెక్రటేరియట్ ఉన్న డల్‌హౌసీ స్కాకు ప్రాంతంలో నిషేధాజ్ఞలు యధాతథంగా ఉన్నవిషయం పాఠకులకు విదితమే.

ప్రతిఘటన కమిటీ డిమాండ్లు

ప్రతిఘటనా కమిటీ డిమాండ్లిని:

ట్రామ్‌ల బహిష్కరణ ఉద్యమం సందర్భంలో అరెస్టు కాబడిన రాజకీయ ఖైదీల నందరినీ వెంటనే విడుదల చేయాలి. జడ్జీల తోకూడినఒక విచారణ సంఘాన్ని నెలకొల్పాలి. మరణించిన వారి, గాయపడినవారి బంధువులకు పరిహారం చెల్లించాలి. ట్రామ్ చార్జీల పెంపుదల తగదాదా విచారించేందుకు ప్రజల విశ్వాసాన్ని పొందగల ఒక ట్రిబ్యూనల్‌ను నియమించాలి.

సమ్మెకాలంలో మానివేసినందుకు కార్మికులను ఉద్యోగాలనుండి బర్తరఫ్ చేయడమంటూ ఉండదని హామీయిస్తూ ట్రామ్ కంపెనీ తాత్కాలిక ఏజెంటు రాసిన లేఖను డాక్టర్ బెనర్జీ చదివి వినిపించారు.

కేపటినుండి ట్రామ్‌లు నడవటం ప్రారంభం కాగలదని తెలుస్తోంది. సమ్మె కమిటీ నిర్ణయాన్ని లేపుదయం కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆమోదించగలదని భావించబడుతున్నది.

సంయుక్త సమ్మె కమిటీలలో పి. యస్. పి. అధ్వర్యాన ఉన్న ట్రామ్‌వే కార్మిక యూనియన్ ప్రతినిధులూ, కమ్యూనిస్టుపార్టీ ఆయుత్వాన గల యూనియన్ ప్రతినిధులూ ఉన్నారు.

కలకత్తా ట్రామ్ కార్మికుల సమ్మె కొనసాగింపుకే కార్మికుల నిర్ణయం

కలకత్తా, జులై 30

అందరూ ఆశించినట్లుగా ఈవేళ కలకత్తాలో ట్రామ్‌వే సర్వీసు తిరిగి ప్రారంభించబడలేదు. ఈవేళ ఉదయం నుండి సమ్మెను విరమించాలని కార్మికుల యూనియన్‌ల సమ్మెకమిటీ యిచ్చిన సలహాను ట్రామ్‌వే కార్మికుల జనరల్ బాడీ సమావేశం తిరస్కరించిన కారణంగా యిలా జరిగింది.

సమ్మె కాలంతో జీతాలను చెల్లించే విషయంలోనూ, బోనస్‌ను చెల్లించే సందర్భంలోనూ కంపెనీ తమ డిమాండ్లను ఆమోదించేవరకూ సమ్మెను కొనసాగించాలనే జనరల్ బాడీ నిర్ణయించింది.

మలయాలో గ్రామస్థులందరికీ శిక్షణ

ప్రభుత్వంలో సహకరించనందుకే శిక్షణ

కౌలాలంపూర్, జులై 30

కమ్యూనిస్టు తిరుగుబాటు చారులను అణచటంలో తమకు సహకరించటం లేదని "బ్రోగా" అనే గ్రామంలో 920 మంది ప్రజలను వారి ఇండ్లలోనే డిటైన్ చేశారు. అటుపై రాత్రికర్ఫ్యూ విధించబడింది. ఆహారపదార్థాల సప్లయి కూడా తగ్గించి వేశారు.

సైనిక సంధి ఉల్లంఘన

సియోల్, జులై 29

యుద్ధం నిలిపి వేయాలనే సైనిక సంధిని ఎనిమిదివిషయాలలో అమెరికా ఉల్లంఘించిందని ఉత్తరకొరియా తెలియజేసింది.

పాన్‌మున్‌జాన్‌లో యుద్ధ విరమణ సైనిక సంఘం సమావేశం జరిగి నప్పుడే విషయం ఉన్నట్లుండి వారు తెలియజేశారు.

యుద్ధ విరమణను అమలుపరచడానికి ఈసంఘం 82 నిమిషాలు సమావేశమయింది. ఇది తిరిగి లేపు సమావేశమాకుంది.

రెండు విషయాలు నిర్ణయానికి ప్రాపకంలో ఎగరి కాల్పులు కాల్పుల్లో ఈ ప్రాణాపాయం ప్రాణం తీసిన మేజర్ జనరల్ క్లార్క్ (అమెరికా ప్రతినిధి) తెలియజేశారు. తాను విషయమై అదనపు ఫోన్ చేయగలనని కూడా తెలియజేశారు.

సింహళ శాసనసభలో వాకౌట్

కొలంబో, జులై 29

సింహళ శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు సభలపై నిషేధాన్ని సూచించి ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ నిరాకరించినపుడు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

ప్రవిడకజగం చర్యలు

(1 వ పేజీ తరువాయి)

వ్యవస్థను నిర్వీర్యంగా నిర్మూలింపబడాలనే ఉద్యమాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తుంది; అట్టి ఉద్యమంలో పాల్గొనవలదని ప్రకటిస్తున్నాము వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికి విద్యాసంస్థలలోను, ఉద్యోగ నియామకాలలోను యిచ్చిన అవకాశాలను మేము హృదయపూర్వకంగా బలపరచగలం. కాని, మన ప్రజలలో ఏ తరగతివారినైనా దమననీతితో తుడిచిపెట్టాలనే ప్రయత్నాలను, కమ్యూనిస్టుపార్టీ హర్షించదు జాలదు. ఒక కులంలో పుట్టిన కారణం వలన, ఏ తరగతి ప్రజలపట్లనైనా దౌర్జన్య పద్ధతులు నవలంబించడం కమ్యూనిస్టుపార్టీ ఖండిస్తున్నది.

తమిళ ప్రజలకు మహోన్నతమైన గౌరవ సంప్రదాయాలు కలవు. మానవుల ఎడ ప్రేమ, కరుణ సంప్రదాయ సిద్ధంగా కలిగివున్న తమిళ ప్రజలు ద్రవిడకజగ ఉద్యమాన్ని నిరసించగలరని మాకు తెలుసును. దేశశ్రేయోభిలాషులు ఒక మహోన్నత విజయం."

అయితే గుంతకమాత్రావు యుద్ధానికరుణ, ఓడిపోయిన కుస్తీ భారంతో ప్రపంచపటలు ఉండుదనీ, డాక్టర్ కిన్లూ హెచ్చరించారు. కొందరు ప్రముఖుల ఇటీవల ప్రకటనల దృష్ట్యా ఇంకా మనంమరింత జాగరూకతతో కలిసి పాడాలన్నది స్పష్టపడుతున్నదన్నారు.

అన్నిదేశాల స్వాతంత్ర్యం, సమానత్వం అన్న ప్రాతిపదికపై ఆసియా, ఆఫ్రికాల్లో శాంతిస్థాపన జరిగేగోడుకు ప్రతి ఒక్క శాంతిప్రియుడూ ఎంతగానో తోడ్పడుతున్నాడు. ఆసియాలోనూ, ప్రపంచంలోనూ శాశ్వత శాంతిస్థాపనకుచేసిన ప్రజారిపబ్లిక్ గుర్తింపు చాలా అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు.

బజారుధరలు

విజయవాడ, జులై 30

(మధ్యాహ్నం గం. 1_0)

బంగారం ధరలు

మేలిమి: పాట్లూ	రూ. 87_ 4_0
మూసా	86_ 8_0
నగరసు	87_10_0
కొండి: 100 తులములకు	155_ 8_0
1 తులము	1_ 9_8

ధాన్యం ధరలు

24 సెంబరు	రూ. 32_ 0_0
వంకసన్నాలు	31_ 0_0
12 సెంబరు	29_ 8_0
ఆముక్కుళ్ళు	29_ 8_0
కుసుమ	29_ 4_0
కొడామణి	29_ 4_0

బియ్యం ధరలు

24 సెంబరు	రూ. 73 నుండి 72
వంకసన్నాలు	రూ. 69_8 నుండి 69
12 సెంబరు	రూ. 66_8 నుండి 66
ఆముక్కుళ్ళు	66_ 0_0
కుసుమ	65_ 0_0
కొడామణి	65_ 0_0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	రూ. 64_ 0_0
కందులు ,,	46 నుండి 47
నల్లపెసలు మూగాణి పౌ॥	55_ 0_0
పచ్చపెసలు 280 పౌ॥	53_ 8_0
శెనగలు	65_ 0_0
పంజాబు శెనగలు	59_ 0_0
ధనియాలు 90 పౌ॥	34_ 0_0
ఉలవలు	45_ 0_0
ఆవుదాలు	45_12_0
పంచదార	89_ 0_0
మిర్చి మణుగు	28_ 0_0
కొబ్బరికాయలు 1,000	రూ. 174_ 0_0
పొలకొల్లుది	162 0_0
కొబ్బరినూనె డబ్బా	31_12_0

భ్రాంతి సాధన

(1 వ పేజీ తరువాయి)

ఉమ్మడి సేం. కొరిసారా యుద్ధ విరమణ ప్రకటించాలి ఈ రెండు వాయిదాల్లో ఒక మహోన్నత విజయం."

అయితే గుంతకమాత్రావు యుద్ధోన్మాదమును ఓడిపోయిన కుస్తీ భారంతో ప్రపంచపటలు ఉండుదనీ డాక్టర్ కిన్లూ హెచ్చరించారు. కొందరు ప్రముఖుల ఇటీవల ప్రకటనల దృష్ట్యా ఇంకా మనంమరింత జాగరూకతతో కలిసి పాడాలన్నది స్పష్టపడుతున్నదన్నారు.

అన్నిదేశాల స్వాతంత్ర్యం, సమానత్వం అన్న ప్రాతిపదికపై ఆసియా, ఆఫ్రికాల్లో శాంతిస్థాపన జరిగేగోడుకు ప్రతి ఒక్క శాంతిప్రియుడూ ఎంతగానో తోడ్పడుతున్నాడు. ఆసియాలోనూ, ప్రపంచంలోనూ శాశ్వత శాంతిస్థాపనకుచేసిన ప్రజారిపబ్లిక్ గుర్తింపు చాలా అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు.

బజారుధరలు

బొంబాయి, (మూ) యుల్. యున్ 28-7-53.) వైద్యనాథన్, మేనేజరు.

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

డి. వి కృష్ణమూర్తి జీవితంపై జారీ చేయబడిన పా. 449280 వ పట్టా పోయినందున సదరు పట్టా పూర్తిగా రద్దు చేయుచూ దాని స్థానంలో క్రొత్త పట్టా ఇవ్వడం జరిగింది.

వ్యాప్యా అస్యూర్ చేసిన వారికి ఈ నోటీసు ఇచ్చిన తేదీ నుంచి ఒక నెల రోజులు లోగా ఎట్టి ఆక్షేపణలు రాని యెడల నెల్లించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది. సదరు నెలరోజులు తరువాత వచ్చే క్లెయిమ్సు అన్నియు త్రోసివేయబడును.

బొంబాయి,) (మూ) యుల్. యున్ 28-7-53.) వైద్యనాథన్, మేనేజరు.

నగరంలో సినిమాలు 31—7—53

శ్రీమారుతి సినిమా

SHAGUFA షగూఫా

బీనారాయ్, ప్రేమనాథ్

మూడు ఆటలు

శ్రీలలామహాల్

డబుల్ ప్రోగ్రాం

FLAMING FEATHER

FOREIGN LEGION

మూడు ఆటలు

శ్రీసరస్వతి

ఒకతల్లి పిల్లలు

లలిత, పద్మిని

మూడు ఆటలు

శేష్ మహల్

SHOLE షోలె

ఆశోక్ కుమార్, బీనారాయ్

2 వ వారం మూడు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం

పాతాళభైరవి

యన్. టి. రామారావు, మూలతి

రెండు ఆటలు

క్వాగ్రాయనగర్‌లో రా జా జీ ఇంటిపూదుగా ఉరేగింపుతీయ. ప్రయత్నించినందుకు 14 గురు ద్రావిడకజగ వలంటీర్లను బుధవారంనాడు పోలీసులు అరెస్టు చేశారు.

ఆదర్శ చిత్రమని అభినందిస్తూ ఆంధ్రలోకం తండోప తండాలుగా దర్శించి ఆనందిస్తున్న మనోహర తెలుగు చిత్రము...



'మరో యుద్ధం చేసే శక్తి అమెరికాకు పోయింది'

ఉత్తర కొరియా విజయంపై కిమిర్‌సేన్

టోకియో, జులై 28

38 వ అక్షాంశ రేఖకు దక్షిణంగానే యుద్ధవిరమణ సంధిపత్రాలపై అమెరికా సంతకాలు చేయవలసి వచ్చిందని ప్యాంగ్యాంగ్‌లో వేలాదిప్రజలు హర్షధ్వానాలు చేస్తుండగా, ఉత్తరకొరియా ప్రధానిమార్షల్ కిమ్ఇర్ సేన్ తెలియజేశాడు. అమెరికాకు ప్రపంచ ప్రజల అండలేదనీ, కొరియాపై దండయాత్రలో అది ముందుకు పోలేకపోయినదనీ కిమ్ఇర్‌సేన్ స్పష్టం జేశాడు.

యుద్ధ విరమణ శ్రేణికి పడమటి కొసలో వున్న పాన్‌మున్‌జాన్‌లో సంతకాలు జరిగాయి. ఈ శ్రేణిలో మూడింట రెండు వంతులు 38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా వుంది. 1950 లో యుద్ధం ఈ రేఖవైనే ప్రారంభమయింది.

కిమ్ ఇర్ సేన్ ఉపన్యాసాన్ని ప్యాంగ్యాంగ్ రేడియో ఇలా ప్రసారించింది.

"ఈ భయంకర యుద్ధఫలితంగా, కొరియా మరింత బీద్యమయింది. మరింత బలపడింది. సుదారాభూతులు లయిన సామ్రాజ్యవాదులు తమను ఓడించలేరన్న విషయాన్ని కొరియా ప్రజలు తెలుసుకొన్నారు.

"అమెరికా సామ్రాజ్యవాదుల పన్నాగాలను నాశనం చేయడానికి జాతీయ రక్షణను మరింత పటిష్టం చేయాలి. ఆర్థికంగా మరింత నిలదొక్కుకోవాలి. సింగ్మన్ రీ మున్ముందుచేసే కుట్రలను కనిపెడుతూ వుండాలి. జపాన్ పునరాయుధధారణ విషయంలోకూడ మెలకువతో వుండాలి."

యుద్ధవిరమణవల్ల యీమువిషయాలు స్పష్టమైనవని కిమ్ఇర్ సేన్ అన్నాడు.

1. ఉత్తర కొరియా విజయంవల్ల, అమెరికా ఇప్పుడు నుదురు వేశంపై మరో యుద్ధాన్ని రుద్దలేదు.

2. మూడు ప్రపంచ కుట్రలు రాకుండా యుద్ధ విరమణ సంధి వాయిదా వేయగల్గింది.

3. ఆది శాంతికి చాలా తోడ్పడుతుంది.

అమెరికా సేనలింకా దక్షిణకొరియాలో ఉన్నాయనీ, కొరియాపై తిరిగి దాడిచేసే సన్నాహంలో జపానులో సైనికస్థావరాలను అమెరికా నిర్మించుతోందనీ కిమ్ ఇర్ సేన్ అన్నాడు. ఉత్తరకొరియాను ప్రతిఘటించడానికి సింగ్మన్‌రీ, జపాన్‌ల మధ్య ఒక ఒడంబడిక కాలాని అమెరికా ప్రయత్నించుతోందని కిమ్ ఇర్ సేన్ అన్నాడు.

కొరియన్ యుద్ధ విశేషతగాను, పియనిగాను మార్క్ క్లార్క్ కిమ్ఇర్ సేన్‌ను అనేకులు అభినందించారు. కిమ్ఇర్ సేన్ చైనా, సోవియట్‌లను అభినందించాడు. "కొరియాప్రజ చిరస్థాయి అగుగాక! చైనా - సోవియట్ స్నేహం చిరస్థాయి అగుగాక! కమ్యూనిస్టుపార్టీ చిరస్థాయి అగుగాక!" అంటూ కిమ్ఇర్ సేన్ తన ప్రసంగం ముగించాడు.

సింగ్మన్ రీకి కొరియా సేనాని హెచ్చరిక

శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 29

"సింగ్మన్‌రీ గాని పరిత్యక్తు గాని యుద్ధవిరమణను భగ్నం చేయడానికి ఉపక్రమిస్తే వారికి మూడకం తప్పదు" అని కొరియా సేనాని జనరల్ పెంగ్-టే-హువాయ్ హెచ్చరించాడని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

కొరియాసమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి యుద్ధ విరమణ మొదటి మెట్టు మాత్రమేనని పెంగ్ అన్నాడు.

చైనా వలంటీర్లతో సహా విదేశీయులందరూ కొరియానుండి నిష్క్రమించాలని, సంప్రతింపులద్వారా ఐక్య ప్రజాతంత్ర నవకొరియాను ఏర్పరచాలని ఆయన అన్నాడు.

సైనిక సంధి ఉల్లంఘన

సియోల్, జులై 29

యుద్ధం నిలిపి వేయాలనే సైనిక సంధిని ఎనిమిదివిషయాలలో అమెరికా ఉల్లంఘించిందని ఉత్తరకొరియా తెలియజేసింది.

పాన్‌మున్‌జాన్‌లో యుద్ధ విరమణ సైనిక సంఘం సమావేశం జరిగి నప్పుడే విషయం ఉన్నట్లుండి వారు తెలియజేశారు.

యుద్ధ విరమణను అమలుపరచడానికి ఈసంఘం 82 నిమిషాలు సమావేశమయింది. ఇది తిరిగి లేపు సమావేశమాకుంది.

రెండు విషయాలు నిర్ణయానికి ప్రాపకంలో ఎగరి కాల్పులు కాల్పుల్లో ఈ ప్రాణాపాయం ప్రాణం తీసిన మేజర్ జనరల్ క్లార్క్ (అమెరికా ప్రతినిధి) తెలియజేశారు. తాను విషయమై అదనపు ఫోన్ చేయగలనని కూడా తెలియజేశారు.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు, ముద్రణ:— స్వతంత్ర కో-ఆపరేటివ్ ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్ సొసైటీ లిమిటెడ్ వారి స్వతంత్ర ఆర్ట్స్ ప్రింటింగ్ వర్క్స్, ఎకింగ్ హాంచేటు, విజయవాడ. సంపాదకవర్గం:—మోటూరు హనుమంతరావు [అధ్యక్షుడు] కంఠంపాటి నరసింహారావు, కాట్రగడ్డ రాజగోపాలరావు